ప్రజాశక్తి
శనివారం 1 జులై 2023
5
శ్రీ సత్యసాయి

8న ముఖ్యమంత్రి రాక..?

కళ్యాణదుర్గంలో పంటలబీమా పంపిణీ ప్రారంభం

అనంతపురం ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదీన అనంతపురం జిల్లాకు రానున్నట్టు సమాచారం. ఆ రోజు పంటలబీమాకు సంబంధించి బటన్ నొక్కి ప్రారంభించనున్నారు. పంటలబీమాను గురువారం నాడు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో అనంతపురం జిల్లాకు రూ.2.11 కోట్లు బీమారానుంది. దీనిపై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. పంటలబీమా నామమాత్రంగానే వచ్చిందని పెదవి విరుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన అనంతపురం జిల్లా పర్యటన ఖరారైంది. జులై 8వ తేదీన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదినం రోజున అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో పంటలబీమాను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతోంది.

నేతలకు దిశా నిర్ధేశం

◆ భవిష్యత్తుపై వైసిపి కసరత్తు ◆ ఉమ్మడి జిల్లా నేతలతో ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి సమావేశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అధికార పార్టీ నేతలకు పార్టీ ఇన్‌ఛార్జీగానున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిశానిర్ధేశం చేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నేతలతోపాటు, శ్రేణులను సన్నద్ధం చేసేందుకు కసరత్తును ప్రారంభించారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో శుక్రవారం నాడు తిరుపతిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ ఇన్‌ఛార్జీగా వ్యవహరిస్తున్నప్పటి నుంచి వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. గత నెలలో అనంతపురం నగరంలోనే నాలుగు రోజులు మకాం వేసి రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున సమీక్షలు జరిపారు. ఇందులో ముఖ్య నేతలందరీతో విడివిడిగా చర్చించి అభిప్రాయాలు సేకరించారు. ఇందులో ఎమ్మెల్యేలపై పెద్దఎత్తునే వ్యతిరేకత వ్యక్తమైంది. దీన్ని బట్టి నేతల పనితీరుపైనా ఒక అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆ తరువాత తాజాగా మరోమారు జిల్లా ముఖ్య నేతలను తిరుపతికి పిలిచి మరీ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం చర్చనీయాంశం అవుతోంది. అధికార వైసిపిలోనూ కొంత మంది ఎమ్మెల్యేల పనితీరు అధ్వాన్నంగానే ఉంటోంది. ఈ విషయం ప్రభుత్వ నిఘా ద్వారానూ, పికె బృందాలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి సమాచారం చేరవేస్తున్నాయి. ఇందులో మరీ అధ్వాన్నంగానున్న నేతలను వచ్చే ఎన్నికల్లో మారుస్తారన్న ప్రచారం సాగుతోంది. ఇక ఎన్నికలకు కొన్ని నెలలు మాత్రమే గడువుండటంతో ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే పనిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేపట్టారు. నేతలకు, కార్యకర్తలకు ఎక్కడెక్కడ గ్యాప్ ఉందన్నది గుర్తించి వాటిని సరిచేసే చర్యలూ చేపట్టియున్నారు. మరికొన్ని చోట్ల ఇప్పటికే మార్పులుంటాయన్న సంకేతాలను ఆయన నాయకులకు ఇచ్చారు. ఏ స్థానాల్లో ఎటువంటి మార్పులుండనున్నాయన్న చర్చలు సైతం పార్టీ వర్గాల్లో సాగుతున్నాయి. ఆ స్థానంలో ఎవరొస్తారన్న అంచనాలు సైతం వేసుకుంటున్నారు. వీటి నడుమ అధికారపార్టీలో అప్పుడే రాజకీయ వేడి రాజుకుంటోంది. ప్రతిపక్ష టిడిపి కూడా అధికార పార్టీపై విమర్శల దాడిని పెంచింది. భవిష్యత్‌కై బస్సు యాత్ర పేరుతో జిల్లాలో తిరుగుతూ అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపే ప్రయత్నాన్ని ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షానికి ధీటుగా వైసిపి శ్రేణులను కదిలించాలని పెద్దిరెడ్డి తిరుపతి సమావేశంలో దిశానిర్ధేశం చేసినట్టు సమాచారం. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రభుత్వపరంగానూ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ పేరుతోనూ ప్రజల వద్దకెళ్లడమే కాకుండా పార్టీ ఈ నాలుగేళ్లలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేయాలని దిశానిర్ధేశం చేసినట్టు తెలుస్తోంది. అదే సమయంలో అసంతృప్తితోనున్న ద్వితీయ శ్రేణి నాయకులను సమన్వయం చేసుకుని ముందుకెళ్లకపోతే నష్టం జరుగుతుందని హితవు చెప్పినట్టు సమాచారం. మొత్తంగా అధికార వైసిపిలో ఎన్నికల హడావుడి మొదలవుతోంది. పార్టీ శ్రేణులను అన్ని విధాలుగా సన్నద్ధం చేసే పనిని ఇంఛార్జీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేపట్టారు.

విద్యుత్ ఛార్జీల భారం దుర్మార్గం

◆ పెంచిన భారాలను తగ్గించాలి ◆ ఎస్ఈ కార్యాలయం వద్ద వామపక్షాల ఆందోళన

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపడం దుర్మార్గమైన చర్యని, తక్షణం పెంచిన కరెంట్ బిల్లులను రద్దు చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పుట్టపర్తి సబ్ డివిజనల్ కార్యాలయం ముందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. మహిళలు, కుక్కర్లు, గ్రైండర్లు నెత్తిన పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, 200 యూనిట్ల లోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. దాదాపు రూ.20వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. రాష్ట్ర వినియోగదారులందరికీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో 13,500 కోట్లు వధా ఖర్చులు ప్రజలపై భారం వేయడానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. ట్రూ ఆప్ ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని విపరీతంగా కోతలు విధిస్తున్నారని విద్యుత్ కోతలు నివారించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, సిపిఎం పట్టణ శాఖ కార్యదర్శి బ్యాల్లా అంజి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి గౌస్, సహాయ కార్యదర్శి వెంకటనారాయణ, బాషా, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జయలక్ష్మి, ఈశ్వరమ్మ, చెన్నమ్మ, లక్ష్మీదేవి, రాజమ్మ పాల్గొన్నారు.

ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ఐదు మండలాలకు ఏఈలు లేరు..!

మడకశిర డివిజన్‌లో ఆగిన అభివృద్ధి పనులు..
బిల్లులు అందక గుత్తేదారులు లబోదిబో..

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గ కేంద్రమైన మడకశిర పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఒక్క అసిస్టెంట్ ఇంజనీర్(ఎఇ) కూడా లేకపోవడం శోచనీయం. ఈ కార్యాలయం కింద రొళ్ల, అగళి, గుడిబండ, అమరాపురం, మడకశర మండలాలు ఉన్నాయి. మండలానికి ఒకరు చొప్పున ఐదుగురు ఎఇలు ఉండాలి. కానీ ఒక్క ఎఇ కూడా లేకపోవడం గమనార్హం. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎఇలు సిమెంట్ పంపిణీలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ అయ్యారు. అప్పటి నుంచి దాదాపు ఏడాదిగా ఉన్నతాధికారులు ఆయా మండలాలకు ఎఇలను నియమించలేదు. దీంతో చేసిన పనులకు బిల్లుల కోసం గుత్తేదారులు పంచాయతీరాజ్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలో కేవలం డీఈ మాత్రమే ఉన్నారు. ఆయన కూడా సక్రమంగా అందుబాటులో ఉండకపోవడంతో చేసిన పనులకు బిల్లులు చెల్లించేవారు లేక అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కొత్తగా పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకపో వడం శోచనీయం. ఎఇలు లేక ఆయా మండలాల్లో అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఐదు మండలాలకు ఇంజనీర్లను నియమించి అభివృద్ధి పనులు సక్రమంగా జరిగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మడకశిర పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం

పకడ్బందీగా 'జగనన్న సురక్ష' అమలు

కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. కదిరి పట్టణంలోని కదిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిన్లి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కదిరి పరిధిలోని కుటాగుళ్ల-3 సచివాలయం పరిధిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం కింద టోకెన్ రిక్వెస్టు, సర్వీస్ రిక్వెస్టు అన్ని సమానంగా ఉండాలన్నారు. రాత్రి లోపల సర్వీస్ రిక్వెస్టు అన్ని పూర్తి చేయాలన్నారు. కదిరి మున్సిపాలిటీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసేందుకు అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. అర్హత ఉన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే అలాంటి వారికి లబ్ధి చేకూర్చాలని, జగనన్న సురక్ష కార్యక్రమంలో అందే సేవల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయలని అన్నారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆయన ఆసుపత్రిలో మందుల స్టోర్‌ను, లేబర్ వార్డ్ , మహిళా వార్డు, రక్త పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ బదిలీల లో భాగంగా డాక్టర్లు, సిబ్బంది రిలీవ్ కావడంతో వైద్యుల కొరత సిబ్బంది కొరత ఏర్పడిందని తనకు చెప్పకుండా ఎవరిని రిలీవ్ చేయద్దని డిసిహెచ్ఒ తిపేంద్ర నాయక్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రాఘవేంద్ర, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిఎల్‌డివో సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, తహశీల్దార్ నటరాజ్, ఆస్పత్రి సూపరిండెంటెంట్ విజయలక్ష్మి, డాక్టర్ హుస్సేన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కుటాగుళ్ల-3 సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అరుణ్ బాబు

తహశీల్దార్ కార్యాలయంలో ప్రయివేటు వ్యక్తుల హవా

ప్రజాశక్తి - చిలమత్తూరు

చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయం రియల్టర్లకు, వారి అనుచరులకు అడ్డాగా మారింది. సామాన్య ప్రజలు తమ భూములకు సంబందించిన రికార్డులు కావాలంటే రికార్డు అసిస్టెంట్ లేడు? సమయం పడుతుందని కాలక్షేపం చేసే అధికారులు రియల్టర్లకు వారి అనుచరులకు మాత్రం స్వయంగా రికార్డు రూంలలో కూర్చో పెట్టుకొని సంబందిత డాక్యుమెంట్లు అప్పగిస్తున్నారు. రికార్డుల భద్రత గోప్యత ఏమి లేదు. ఎక్కడైన అసెండ్ భూములలో అవినీతి జరిగిందని సమాచారం అడిగినా, ఆర్టీఐ ద్వార అడిగిఆ కూడా అవి థర్డ్ పార్టీ సమాచారం ఇవ్వకూడదు అని చెప్పే అధికారులు ఏకంగా రియల్టర్లను, వారి ఏజెంట్లను రికార్డు రూముల్లో కూర్చోపెట్టి రికార్డులు అప్పగిస్తున్నారు. సరిగ్గా శుక్రవారం ఇదే జరిగింది. చిలమత్తూరు తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ లేడు, ఆర్ఐ లేరు. ఇక తాజాగా డీటీ కూడా పెనుకొండను బదిలీ అయ్యారు. రికార్డు రూం తాళం తహశీల్దార్ దగ్గరే ఉంటుందనిస్వయంగా ఆయనే చెబుతున్నాడు. కాని శుక్రవారం కార్యాలయ తలుపులు ఎవరు తీశారు. ఓ వీఆర్వో తో పాటు ఉన్న ఆ ప్రయివేటు వ్యక్తి ఎవరు? విలేకర్లు తలుపుతీసి లోపల ఉన్న వ్యక్తి ఎవరూ అంటే ఎందుకు అడ్డంగా నిలిచి ఆ ప్రయివేటు వ్యక్తికి దాచాడు అన్నది పెద్ద ప్రశ్నగా మిగిలిపోయింది. ఇక తహశీల్దార్ ని రికార్డు రూం లలో ఎవరున్నారని అడిగితే ప్రయివేటు వారు ఎవరూ లేరే అని చెప్పుకొచ్చారు. ఇంతలోనే ఆ ప్రయివేటు వ్యక్తి మెల్లగా జారుకున్నాడు. ఇక ఇందులో తహశీల్దార్ ప్రమేయం ఉంది అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అయితే కొన్ని భూములకు సంబందించిన కీలక భూ రికార్డులు అందులోను , ఓ భూస్వామి ఇప్పటికే ఆక్రమించుకున్న అసెండ్ భూమికి సంబందించిన డి పట్టాలను మాయం చేసేందుకు ఈ కుట్ర జరుగుతున్నట్లు తెలుస్తుంది. భూ స్వామి ఆక్రమణలో ఉన్న అసెండ్ డి పట్టాలను 1954 ముందే ఇచ్చినట్లు రికార్డులు మార్చేందుకు సన్నాహాల్లో బాగంగానే ఈ ప్రయివేటు వ్యక్తి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా రికార్డ్ రూములో ప్రయివేటు వ్యక్తులు హల్ చేస్తున్న విశయం సోషల్ మీడియా వేదికగా ప్రచారం అయింది. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి రికార్డులను పరిరక్షించడంతో పాటు డిపట్టా,అసెండ్ పట్టాలను, రికార్డులను పరిశీలిస్తే ఏ రికార్డులు కార్యాలయం నుండి బయటకు వెళ్లాయే స్పష్టం అవుతుంది.

తహశీల్దార్ కార్యాలయ రికార్డు రూములో ప్రయివేటు వ్యక్తి

రైతులను ఆదుకోవాలి

లేపాక్షి : ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న రుణ ఉపశమనం చట్టం తేవాలని, తెలంగాణ తరహాలో ప్రతి రైతుకు రూ. 10 వేల పెట్టుబడి సహాయం అందించాలని, ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రమణ, సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, చిలమత్తూరు కార్యదర్శి బాలచంద్ర, రైతులు నరసింహప్ప, నారాయణప్ప,తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆలయ నిర్మాణానికి భూదానం

ప్రజాశక్తి-మడకశిర రూరల్

మండల పరిధిలోని హరేసముద్రం గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణం కోసం స్థానిక టిడిపి నాయకులు హనుమంతగౌడ్ భూమి దానంగా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం మడకశిర పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు భూమికి సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపిటిసి నరసింహ మూర్తి, హరే సముద్రం టిడిపి నాయకులు వేణుగోపాల్, వడ్డే రఘురాం, కరియన్న, తిమ్మప్ప, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటుపై ప్రజల్లో వ్యతిరేకత

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణంలోని కోట లోపల ఉన్న జైన్ దేవాలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఎయిర్ టెల్ టవర్ ఏర్పాటు ను వ్యతిరేకిస్తూ శుక్రవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులకు స్థానిక మహిళలు, ప్రజలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టవర్ ఏర్పాటు చేస్తున్న పరిసర ప్రాంతాల్లో జైన దేవాలయవ, షిరిడీ సాయిబాబా గుడి, చారిత్రాత్మకమైన జామియా మసీదు, బాలికల ఉన్నత పాఠశాల, జూనియ ర్ కళాశాలలు, చుట్టూ జనావాసాలు ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాలు నిత్యం ప్రజలు, భక్తులు, విద్యార్థులతో రద్దీగా ఉంటాయన్నారు. సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, కావున అధికారులు స్పందించి సెల్ టవర్ ఏర్పాటును నిలుపుదల చేయించాలని కోరారు. కార్యక్రమం లో సిపిఎం నాయకులు హరి, మండల కార్యదర్శి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర, వైసిపి కౌన్సిలర్లు సద్దాం, గణ, జామియా మసీద్ కమిటీ సభ్యులు షెక్షా, కట్టా శ్రీనివాసులు, జైన్ దేవాలయం నిర్వాకులు దినేష్, డిష్ శేషు, స్టోర్ డీలర్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న ప్రజలు

'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై సమావేశం

ప్రజాశక్తి -పెనుకొండ

నియోజకవర్గంలో జరిగే 'భవిష్యత్తుకు గ్యారెంటీ' రథయాత్రపై శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్‌ఛార్జి బికె పార్థసారథి నియోజకవర్గ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త ఓటర్లను గుర్తించి ఓటరు నమోదు చేయించాలని కోరారు. అలాగే డూప్లికేట్, దొంగ ఓట్లను తొలగించేందుకు కృషి చేయా లన్నారు. సమావేశంలో మండల కన్వీనర్లు సిద్దయ్య, సిద్దలింగప్ప, లక్ష్మిరెడ్డి, పట్టణ కన్వీనర్ రవిశంకర్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, జిల్లా యాదవ సాధికార కన్వీనర్ కేశవయ్య, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి పాలడుగు చంద్రశేఖర్, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి హుజూర్, రాష్ట్ర బోయ సాధికార సభ్యులు ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి రఘువీరచౌదరి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామలింగ, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి జావిద్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా జ్యోతుల మహోత్సవం

గోరంట్ల : తొలి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని గుంతపల్లి, ఎర్రయ్యగారిపల్లి, గుంటిపల్లి గ్రామాల్లో శుక్రవారం జ్యోతుల మహోత్సవం, ఎడ్లబండ్ల ప్రదక్షిణలు ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో దేవతామూర్తులను సుందరంగా అలంకరించగా దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. కమ్మవారిపల్లి పంచా యతీలోని ఎర్రయ్యగారిపల్లి సమీపంలో వెలసిన చెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఉట్ల పరుషను ఘనంగా నిర్వహించారు. గుంతపల్లిలో మహిళలు పెద్దఎత్తున లక్ష్మీనరసింహ స్వామికి బోనాలు సమర్పించారు. అనంతరం గుడి ముందు భాగంలో ఏర్పాటు చేసిన ఎడ్లబండ్ల ప్రదర్శనను తిలకించడానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆయా గ్రామాల్లో శనివారం సాయంత్రం ఉట్ల పరుష నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గుంతపల్లిలో లక్ష్మీనరసింహస్వామికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

నర్సంపల్లిలో బోరు వేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే తోపుదుర్తి ఆధ్వర్యంలో 'ఉచిత బోర్లు'

ప్రజాశక్తి-కనగానపల్లి

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద రైతుల కోసం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సొంత నిధులతో 'ఉచిత బోర్లు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కొద్దిరోజుల క్రితం మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో రైతుల పొలాల్లో ఉచితంగా బోర్లు వేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు మాట్లాడుతూ పరిటాల కుటుంబం మారణకాండలో నియోజకవర్గంలో ఎందరో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రాణాలు కోల్పోగా ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. ఓ వైపు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు మరోవైపు ఎమ్మెల్యే తన సొంత నిధులతో అందరికీ అండగా నిలుస్తున్నారన్నారు.

కోరం లేక మున్సిపల్ మీట్ వాయిదా

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

మున్సిపల్ సర్వసభ్య సమావేశం కోరం లేనందున వాయిదా పడింది. శుక్రవారం 11:30 గంటలకు అత్యవసరంగా జరగవలసిన సమావేశం అధికార పార్టీ కౌన్సిలర్లు డుమ్మా కొట్టడంతో వాయిదా పడింది. కోరం లేక సమావేశం వాయిదా పడటం వైసిపి పాలనలో ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి మాట్లాడుతూ, అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య విభేదాలతోనే సమావేశం వాయిదా పడిందని విమర్శించారు. మున్సిపాలిటీలో అభివృద్ధిని గాలికి వదిలేసారని, అధికార పార్టీ కౌన్సిలర్ల మధ్య విభేదాలతో అభివృద్ధి అటక్కెక్కిందని అన్నారు. 9 నెలలుగా పెద్ద కమ్మవారిపల్లి లో తాగు నీటి బోరు వేయాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. తాగునీరు, రహదారుల సమస్యలు పట్టిపీడిస్తున్నాయన్నారు. ఎవరు ఏ పని చేస్తున్నారు ఎక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయో తెలియని అయోమయ పరిస్థితులు మునిసిపాలిటీలో నెలకొన్నాయని విమర్శించారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

పెనుకొండ, ధర్మవరంలో ధర్నాలో పాల్గొన్న నాయకులు

ధర్నాలో సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి -పెనుకొండ

పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం, సిపిఐ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణం లోని విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు హరి, మండల కార్యదర్శి రమేష్, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 ఏళ్ల పాటు వ్యవసాయానికి అందించే విద్యుత్ ఒప్పందం, విదేశాలకు బొగ్గు సరఫరా, ఓడరేవులు అదానీ కంపెనీలకు కట్టబెట్టారన్నారు. తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీని కూడా అదానీ ప్రారంభించారన్నారు. ఇలా విద్యుత్ రంగం మొత్తం అదాని గుప్పెట్లోకి వెళ్లిందన్నా రు. ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నారన్నారు. పనిలో పనిగా పాలకులు జేబులు నింపుకుంటున్నారన్నారు. భవిష్యత్తులో ప్రతి ఇంటికీ, షాపునకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారని, తద్వారా ప్రతి కనెక్షన్‌పై సుమారు రూ. 13 వేలు ఉంటుందన్నారు. ఆ సొమ్మును నెలకు రూ. 120 నుంచి రూ. 150 వరకు పదేళ్ల పాటు వసూలు చేయడానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. స్మార్ట్ మీటర్లు వస్తే భవిష్యత్తులో గంట గంటకూ ఓ ధర నిర్ణయించే ప్రమాదం ఉందన్నారు. ధర్నాలో సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు గంగాధర్, నరసింహా, మహేష్ బాబు, ముత్యాలు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల బాధ్యులు బాలస్వామి మాట్లాడుతూ వేళపాలా లేని విద్యుత్ కోతలు ఆపాలని, ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం వేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, 200 యూనిట్ల లోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికిన జగన్ సర్కార్ నాలుగేళ్లలో 7 సార్లు పెంచి రూ. 20వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాంద్‌బాషా, అల్లాబకాష్, రఫిక్, అంకన్న, అంజనమ్మ, ఆంజనేయులు, అమర, గంగరాజు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కాశీం, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : కరెంటు బిల్లులు తగ్గించాలని రైతుల మోటర్లకు మీటర్లు అమర్చి రాదని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఆటో పెద్దన్న ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శివకుమార్, రైతు సంఘం బండల వెంకటేష్, లక్ష్మీనారాయణ, ఓబులేష్, నాగప్ప, ఓబులమ్మ, మంగమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : మండల పరిధిలోని కోటూరు సబ్ స్టేషన్ ఎదురుగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన నాలుగున్నర ఏళ్ల కాలంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాడని విమర్శించారు. రైతుల మోటార్లకు బలవంతంగా స్మార్ట్ మీటర్లు అంటగడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివన్న, వివి రమణ, ఎస్వీ రమణ, సిపిఐ నాయకులు రెడ్డప్ప, చౌడప్ప, చలపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదురుగా సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, తిప్పయ్య, గుంజేపల్లి కష్ణయ్య, మార్కండేయులు, ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు

కదిరి టౌన్ : సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలు తగదని సిపిఎంమ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బి రెడ్డి, సీపీఎం టౌన్ సెక్రెటరీ జివిల్ నరసింహులు, సిపిఐ డివిజన్ కార్యదర్శి కదిరప్ప అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీల ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం కదిరి ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిఇ మోజేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జగన్మోహన్, రామ్మోహన్, ముస్తక్, బాబ్జాన్, ఫాజిల్, శంకర్ రెడ్డి, మహిళా సంఘం నాయకురాలు హేమావతి ,సిపిఐ నాయకులు లియాకత్, రాజేష్, ఇమ్రాన్, ఉపేంద్ర పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో వేలకోట్లు రూపాయల భారం మోపుతూ విద్యుత్ రంగాన్ని ఆదాని తదితర బడా కంపెనీలకు కట్టబెడుతున్నారని సిపిఎం, సిపిఐ నాయకులు విమర్శించారు. విద్యుత్‌ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం, సిపిఐ నాయకులు పట్టణంలోని ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగం మొత్తాన్ని ఆదానీ చేతిలో పెట్టారని విమర్శించారు. మోడీ, జగన్ కలిసి సామాన్య ప్రజల నడివిరిస్తున్నారని అన్నారు. 200 యూనిట్లు వాడే వారందరికి ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను తీవ్రమోసం చేస్తున్నారన్నారు. అనంతరం ఎఇకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలారామాంజినేయులు, సిపిఎం నాయకులు ఎస్‌హెచ్ బాషా, పట్టణ కార్యదర్శి నామాలనాగార్జున, సిఐటియు ఆదినారాయణ, ఆయూబ్ ఖాన్, అన్నంసూరి, బాలాజీ, నాగేంద్ర, షేక్షవలి, సిపిఐ రవికుమార్, రమణ, వెంకటస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నీటిబకెట్‌లో పడి చిన్నారి మృతి

సోమందేపల్లి : స్థానిక సాయినగర్‌లో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ నాగేష్, విజయమ్మ దంపతులకు కొడుకు, కూతురు సంతానం. కూతురు చరిత(2) శుక్రవారం మధ్యాహ్నం ఇంటి బయట ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ నీళ్ల ఉన్న బకెట్లో పడి మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

లేపాక్షి : మండల పరిధిలోని విభూతిపల్లి గ్రామానికి పడమర దిక్కున పులమితికి వెళ్లే రహదారిలో ఓ చెట్టు కింద గుర్తు తెలియని పురుషుడి మృతదేహాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించారు. అలాగే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ మునీర్ అహమ్మద్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అయితే ఈ ప్రాంతంలో కొద్ది రోజులుగా మతిస్థిమితం లేని ఓ వ్యక్తి తిరుగుతూ ఉండేవాడని, అతడే మృతిచెంది ఉంటాడని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

రొద్దం : కర్నాటకలోని పావగడ తాలూకా తిమ్మనాయుడుపేట సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రొద్దం గ్రామానికి చెందిన జెసిబి డ్రైవర్ నటరాజు తీవ్రంగా గాయపడ్డాడు. నటరాజు పని నిమిత్తం పావగడకి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తూ ఆవును ఢీకొనడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. అలాగే నటరాజు తలకు తీవ్రగాయాలు కాగా పావగడకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు సమాచారం.

బాధితుడిని పరామర్శిస్తున్న బంగారు కృష్ణమూర్తి, తదితరులు

ఆర్థికసాయం

కదిరి టౌన్ : ఓడిసి మండలం దిగువపల్లికి చెందిన సుజాతమ్మ ప్రమాదవశాత్తు ఇంట్లో జారిపడి గాయపడింది. విషయం తెలుసుకున్న విజయలక్ష్మి ఫౌండేషన్ అధ్యక్షులు, వాల్మీకి బోయ సంఘం నాయకులు బంగారు కృష్ణమూర్తి బాధితురాలిని పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను అందజేశారు.

2న ఉచిత వైద్య శిబిరం

మడకశిర : నియోజకవర్గ సమీపంలోని కర్నాటక ప్రాంతం శిర పట్టణంలో జులై 2వ తేదీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. సాంబ స్కానింగ్ సెంటర్, ఆసుపత్రి ఆధ్వర్యం లో ఏర్పాటు చేయనున్న శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

మున్సిపల్ ఎఇగా సందీప్

కదిరి అర్బన్ : మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ లో ఏఈగా సందీప్ బాధితులు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు తెలిపారు. ఈసందర్భంగా ఎఇ మాట్లాడుతూ ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై కదిరి మున్సిపాలిటీ వచ్చినట్లు తెలిపారు మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

జగరాజుపల్లిలో పౌరహక్కుల దినోత్సవం

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని జగరాజుపల్లిలో అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగరాజు పల్లి ఎస్సీ కాలనీ ఆర్డీటీ పాఠశాలలో అధికారులు సమావేశం నిర్వహించి కాలనీ ప్రజలకు పౌర హక్కుల గురించి వివరించారు. దళితుల శ్మశానం ఆక్రమణలకు గురవుతోందని,సరిహద్దు రాళ్లు నాటినా వాటిని తొలగిస్తున్నారని సర్వేయర్ ను పంపి కొలతలు వేసి సరిహద్దులు గుర్తించి శ్మశానం ఆక్రమణకు గురికాకుండా చూడాలని కాలనీవాసులు కోరారు. చెరువు కట్ట పైన ముళ్లపొదలు, కంప చెట్లు ఎక్కువగా ఉన్నందున దారి లేకుండా పోయిందని చెప్పారు. స్పందించిన ఎంపీడీవో పంచాయతీ నిధులతో వాటిని తొలగిస్తామని తెలిపారు.కాలనీలో విద్యుత్ సమస్య ఉందని, స్తంభాలు నాటితే సమస్య తీరుతుందని తెలుపగా, లైన్‌మెన్ రామకృష్ణ స్పందించి పై అధికారులకు నివేదిస్తామని వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, పుట్టపర్తి రూరల్ ఎస్ఐ పీరా, ఇరిగేషన్ ఎఇ రాజు తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ధర్మవరం టౌన్ : మెగా రక్తదాన శిబిరంతో ఎంతో మందికి ప్రాణదానం చేసినవారయ్యారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. పట్టణంలోని 3వ వార్డు శాంతినగర్ లోని శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం వద్ద శుక్రవారం శ్రీ చౌడేశ్వరిదేవి సేవా సమితి, వార్డు కౌన్సిలర్ శంకర్ తేజేశ్వర్, తొగటవీర క్షత్రీయ సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ యుగంధర్ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లలు, గర్భిణుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ ఛైర్మెన్ భాగ్యలక్ష్మి, టూటౌన్ సిఐ రాజా, కాచర్ల అంజి, సిద్ది రాజేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరంతో అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి రక్తం అందించి వారి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఇలాంటి రక్తదాన శిబిరాలకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన 70మందికి సర్టిఫికెట్లు, జ్యూస్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కౌన్సిలర్లు కేతా లోకేష్, నీలూరి వెంకటరాముడు, మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులు

మలేరియా నివారణపై అవగాహన

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటగారి పల్లిలో శ్రీ సత్య సాయి జిల్లా మలేరియా సబ్‌యూనిట్ అధికారి డాక్టర్ కె సి కుల్లాయప్ప శుక్రవారం పర్యటించారు. లార్వా నిల్వ ప్రాంతాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీదేవి, సిహెచ్ఒ నగేష్, ఎఎంఒ లక్ష్మీ నాయక్, ఎస్‌యుఒ రమణయ్య, ఆరోగ్య కార్యకర్త నాగజ్యోతి, ఎంఎల్‌హెచ్‌పి నాగలక్ష్మి, చెన్నకృష్ణమ్మ, లక్ష్మీదేవి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి ఓబులేశ్వర స్వామి ఆలయాన్ని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు మల్లికార్జున, గూడూరు రవీంద్ర, గూడూరు శంకరప్ప, దేవాలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ గోవిందప్ప, శ్రీనివాసులు, సూర్యనారాయణ, కుంట్ల గోపిరెడ్డి, రామచంద్రారెడ్డి, గూడూరు నాగేంద్ర, బాలు, చిన్నయ్య, కే జనార్ధన, ఉమాపతి, జయరాం రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్న సురక్ష'

బత్తలపల్లి : మండలంలోని 11 గ్రామ సచివాలయాలల్లో నేటి నుంచి 27వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీవో సౌజన్యకుమారి తెలిపారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో రెండు టీములు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక టీములో తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఇఒఆర్‌డి దివాకర్, మరొక టీములో ఎంపీడీవో సౌజన్యకుమారి. సీఎస్‌డీటీ శారద ఉన్నారని తెలిపారు.

కొత్తచెరువు : జగనన్న సురక్షిత పథకంపై ఒకటవ తేదీ నుండి 31 వరకు మండలంలోని 13 సచివాలయాల పరిధిలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు మండల స్పెషల్ ఆఫీసర్ శివరంగప్రసాద్, తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు.

బుక్కపట్నం : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి తెలిపారు . శనివారం మండల పరిధిలోని మారాల, అగ్రహారం గ్రామ పంచాయతీల నందు జగనన్న సురక్ష పథకం పై సచివాల సిబ్బందికి వాలంటీర్లకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలపై ఆరా తీసి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి , సర్పంచి నరసింహులు, అగ్రి ఛైర్మన్ వెంకట చౌదరి, ఎంపీటీసీ కిష్టయ్య, వైసిపి నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గోపి స్వామి, రాజు, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

బత్తలపల్లి : తాడిమరి గ్రామంలో గురువారం కుక్కల దాడితో మృతి చెందిన గొర్రెపిల్లల యజమాని గంగప్పను కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా బాధితుడికి ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పావురాల జగదీష్, మొదలుకుంట కాటమయ్య, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు కప్పల అనిల్ కుమార్, సత్యసాయి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పామాల రాజా, యువజన ప్రధాన కార్యదర్శి కప్పలు సుదర్శన్, మండల కన్వీనర్ రామాంజనేయులు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి

కదిరి టౌన్ : నల్లచెరువు తనకల్లు మండలాల్లో తొలిఏకాదశి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్. బత్తల హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ నాయుడు, చలపతి, అంజినేయులు, తిరుపతి, రాము, మోహన, గంగన్న, పూజారి తిరుమలయ్య, సర్వేసు, పట్టణ అధ్యక్షులు బాహుద్దీన్, లింగాల లోకేశ్వర్ రెడ్డి, రాంకీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

పల్లకి మోస్తున్న బత్తల హరిప్రసాద్

ఉల్లాసంగా జరుగుతున్న ఎడ్లబండ్ల పరుగు పందెం పోటీలు

ఎడ్లబండ్ల పరుగు పందెం పోటీలు

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏకాదశి పండుగ సందర్భంగా శుక్రవారం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని నిడిమామిడి, కొట్లపల్లి, కప్పల బండ, కోవెలగుట్టపల్లి గ్రామాల్లో ఎడ్లబండ్ల ప్రదర్శనలు, పోటీలను గ్రామస్తులు ఉత్సాహంగా నిర్వహించారు. నిడిమామిడి గ్రామంలో నిడిమామిడమ్మ ఆలయం ముందు భాగాన ఈ ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించారు. శనివారం ఆలయం ముందు ఉట్ల పరుష నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కప్పల బండ గ్రామం లోని పోతులప్ప స్వామి దేవాలయం ముందు , ప్రధాన రహదారిలో యువకులు ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించారు. అదేవిధంగా కోవెలగుట్టపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు ప్రతి ఏటా నిర్వహించే ఎడ్లబండ్ల పోటీలను ఈసారి కూడా గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద సంఖ్యలో మండల వాసులు పాల్గొన్నారు. అంతేకాక జగరాజుపల్లి సమీపంలో కొండపై వెలసిన ఓబులేశ్వర స్వామి కొండకు భక్తులు పోటెత్తారు. కొండ క్రింది భాగాన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో దాదాపు 5,వేల మందికి పైగా పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు సుప్రవీణ్

ప్రజాశక్తి-హిందూపురం

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హిందూపురం ఐఎంఎ కార్యదర్శి, ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు సుప్రవీణ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా శుక్రవారం హ్యాపీ షైన్ ఆసుపత్రిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. వర్షాకాలం, ఎండాకాలం, శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పరిశుభ్రత పాటించటం ద్వారా చాలా వరకూ వ్యాధులకు దూరంగా ఉండొచ్చునని అన్నారు. అపరిశుభ్రత, అపరిశుభ్రత వాతావరణం, కలుషిత నీటిని తాగటం ద్వారా వ్యాధుల బారిన పడతారని చెప్పారు. కాచి చల్లార్చిన నీటిని తాగటం ద్వారా చాలా వరకూ వ్యాధులు దూరంగా ఉంటాయన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని చెప్పారు. సీజన్ మారినప్పుడు సహజంగానే జలుబు, దగ్గు తుమ్ములు, వాంతులు, నీళ్ల విరోచనాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ మెదడు వాపు లాంటి వ్యాధులు సంభవిస్తాయని వివరించారు. ఇవన్నీ కూడా నీరు కలుషితం కావడంతో సంభవిస్తున్నాయని చెప్పారు. నేలలో, నీటిలో బ్యాక్టీరియా ఫంగస్ వ్యాప్తి చెందుతాయన్నారు.

డాక్టర్ సుప్రవీణ్

కాంట్రాక్టు పనుల్లో మాఫియా

మున్సిపల్ మీట్‌లో పాల్గొన్న అధికారులు, సభ్యులు

మున్సిపల్ మీట్‌లో కౌన్సిలర్ల ఆగ్రహం

ప్రజాశక్తి కదిరి అర్బన్

మున్సిపాలిటీలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు ఒక పెద్ద మాఫియాగా కొనసాగుతున్నారని పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాయం వస్తే అందరికన్నా ముందుంటున్న కాంట్రాక్టర్లు ప్రజలకు ఉపయోగపడే పనులు వస్తే ఏమి మిగలదని వెనక్కి పోతున్నారని విమర్శించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నీసా అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్యసమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల వ్యవహారశైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాయం వచ్చే పనుల్లో మాత్రం అప్పటికప్పుడు అజెండాలో చేర్చి బిల్లులు చేసుకోవడం జరుగుతుందని విమర్శించారు. కొన్ని నెలలుగా తన వార్డులో చిన్న చిన్న పనులు చేయాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి అజెండాలో చేర్చాలని కోరుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు ఆదాయం ఉంటే తప్ప పనులు చేయరా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు అధికారులు కూడా వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. స్పందించిన కమిషనర్ శ్రీహరి బాబు మాట్లాడుతూ ఏడవ వార్డులో ఇదివరకే పనులు పూర్తి చేసి మరికొన్ని వాటికి టెండర్లు పిలిచామన్నారు. అయితే కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో సమస్య గానే ఉండిపోయిందని ఆయన అన్నారు. కదిరి మున్సిపాలిటీలో కాంట్రాక్టర్ల మాఫియా ముఠా కొనసాగుతోందని పనులు చేయని కాంట్రాక్టర్ల, ముందుకు రాని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. మాఫియా లాంటి కాంట్రాక్టర్లను అడ్డుకోవడానికి తామంతా ఏకమవుతామని అన్నారు. అనతరం పలువురు కౌన్సిలర్లు తమ పరిధిలో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నీసా, కౌన్సిలర్లు బాబా ఫక్రుద్దీన్ తదితరులతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేరుశనగ రైతులకు నిరాశే..!

ప్రజాశక్తి బత్తలపల్లి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాధార పంటగా సాగుచేసి, అత్యధికంగా నష్టపోయిన వేరుశనగ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పంటలబీమా లేకపోవడం రైతులకు తీవ్ర నిరాశ కలిగించింది. 2022 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో మండలంలో వివిధ పంటలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం పంటల బీమా 7,57,25,654 రూపాయలు పరిహారంగా ప్రకటించింది. మండలంలో 8860.50 ఎకరాలలో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలకు ప్రభుత్వం బీమా ప్రకటించింది. అత్యధికంగా బత్తాయి పంటకు ఎకరాకు 11,570 రూపాయలు, మొక్కజొన్నకు ఎకరాకు 4,758 రూపాయలు,కంది పంటకు ఈదుల ముష్టూరు రెవిన్యూ గ్రామానికి ఎకరాకు 6,796 రూపాయలు, మాల్యవంతం రెవిన్యూ గ్రామానికి ఎకరాకు 4,433 రూపాయలు, బత్తలపల్లి రెవెన్యూ గ్రామానికి ఎకరాకు 144 రూపాయలు పరిహారంగా ప్రభుత్వం ప్రకటించింది. పంటలు నష్టపోయిన రైతుల వివరాలు, వారికి అందే పరిహారం మొత్తం తదితర వివరాలతో కూడిన జాబితా రైతుల పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి తెలిపారు.

రీసర్వే పక్కాగా చేపట్టాలి : జేసీ

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లాలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం క్రింద చేపట్టిన రీ సర్వే పనులు పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో రీ సర్వేపై ఆర్డీవోలు, తహశీల్దార్లు, డిఐఒలు, ఇడిఎంలు, డివిజన్ మండల విలేజ్ సర్వేర్లకు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఇందులో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన రీ సర్వే జిల్లాలో నిర్ణీత గడువులోగా లక్ష్యాలను చేరుకోవాలన్నారు. 26 గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయిందని, 13వ నోటిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రెండవ విడతలో 59 గ్రామాల్లో రీ సర్వే పనులు జరుగుతుండగా ఇందులో 14 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగతా గ్రామాల్లో వేగవంతంగా రీ సర్వే చేపట్టాలని జెసి ఆదేశించారు. మూడవ విడతలు 125 గ్రామాల్లో రీ సర్వే పనులు జరుగుతున్నాయన్నారు. ఆ పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రౌండ్ టు థింక్, గ్రౌండ్ వాలిడేషన్, విఎస్ఎలాగిన్, ఆర్డీవో లాగిన్, జెసి లాగిన్ లలో సకాలంలో ఆన్ లైన్ అప్లోడ్ చేయాలన్నారు. కేటగిరి వారిగా పట్టా భూమి ఆన్ లైన్ మెంట్, ల్యాండ్ ఎండోమెంట్, ల్యాండ్ తదితర వాటికి సంబంధించి ల్యాండ్ పార్సిల్ నెంబర్లు వేరువేరుగా ఇవ్వాలన్నారు. పనులు త్వరగతిన పూర్తి చేయడానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నెలవారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ వర్క్ షాప్‌లో ఆర్డీవో లు రాఘవేంద్ర, తిప్పే నాయక్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ క్రాంతి, తహశీల్దార్లు,సర్వేయర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

అందరి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి

ధర్మవరం టౌన్ : మున్సిపాలిటీ అభివృద్ధి అధికారులతోపాటు కౌన్సిలందరి సహకారం ఉంటేనే సాధ్యమవుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కాచర్ల లక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఛైర్‌పర్సన్‌కాచర్ల లక్ష్మీ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది అజెండాలోని అం శాలను చదివివినించారు. అనంతరం ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అందరం కలిసి సుందరీకరణగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందని ఇంకా అభివృద్ధి చేద్దామని అన్నారు. అనంతరం 9వ వార్డులో వీధిలైట్లు లేవని, దీంతో రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, డీఈ వన్నూరు స్వామి, మేనేజర్ ఆనందకుమార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శాంసన్ , కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
డాక్టర్స్ డే ప్రత్యేక అనుబంధం
అనంతపురం & శ్రీ సత్యసాయి జిల్లా
12 పేజీలు 01.07.2023

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...

శ్రీ రాఘవేంద్ర మల్టీస్పెషాలిటి హాస్పిటల్

DOCTOR

ISO 9001:2008 రిజిస్టర్ నెం:507/2018

ఆర్‌కె కలర్ ల్యాబ్ పక్కన, పెనుకొండ రోడ్డు, హిందూపురం, సెల్:9177962024, ఫోన్:08556-223224

DR.N.SUSHMA
M.B.B.S, M.D.,(Anaesthesia)
Regd No:69988

ఫీవర్, జలుబు, దగ్గు, ఆస్తమా మరియు ఇతర శ్వాస కోశ వ్యాధులు, షుగర్, బీపి, పాముకాటు, పాయిజనింగ్ మొదలగు వాటికి చికిత్స చేయబడును.

- ఆపరేషన్ చేసే సమయం తగ్గించడం.
- తక్కువ కోతతో ఆపరేషన్ చేయడం.
- ఆపరేషన్ తర్వాత నొప్పి లేకుండా చూడడము.
- రక్తం పోకుండా చూడడం, మందులు తక్కువ వాడడం.
- ఎక్కువ కాలం మన్నిక గల యాంటి యాక్సిడెంట్లు, కీళ్ళు (ఇంప్లీంట్స్) వాడడం.
- హాస్పిటల్ నందు ఉండే సమయం తగ్గించడం.
- నిరాశకు చోటు లేదు, అతితక్కువ సమయంలో పూర్తి స్వస్థత.

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్

NABH ACCREDITED

Dr.P.MANOJ KUMAR
MBBS, MD, Ortho, (RIMS)
Regd No.57352
ORTHOPAEDIC SURGEON
EX-Consultant
PAALANA Institute of Medical Science, PAPPAKAD
Ex-Civil, Asst, Surgeon, Govt, Hospital, Hindupur.

మోకాలు కీలు మార్పిడి - తుంటి కీలు మార్పిడి

Total Knee Joint Replacemet, Total HIP Joint Replacemet

ప్రస్తుతం ఆసుపత్రి నందు చేయబడుచున్నవి

ALL TRAMMA SURGERIES SPINE SURGERIES

అత్యవసర చికిత్స నిమిత్తం ఐసియూ సదుపాయం కలదు

Employees Health Scheme Health Card ద్వారా

మోకాళ్ళ మరియు తొంటి కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు ఉచితముగా చేయడును.

- The Next Level of Advanced Joint Replacement

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

Imax DIAGNOSTICS

No.17-4-195, RPGT Road, Beside Registration Office, Near Govt. Hospital, Hindupur, Andhrapradesh, Ph:08556-229888, Cell: 9652402922

FACILITIES AVAILABLE:

- ★ MULTISLICE CT SCAN
- ★ ULTRASOUND SCAN 2D/3D/4D
- ★ DIGITAL X-RAY
- ★ HI-END AUTOMATED LABORATORY
- ★ BIO-CHEMISTRY-HEMATOLOGY-HORMONE ANALYSER
- ★ ECG
- ★ DOPPLER SCAN
- ★ USG GUIDED FNAC & DRAINAGE
- ★ SONOMAMMOGRAPHY
- ★ MASTER HEALTH CHECK-UP
- ★ HOME SAMPLE COLLECTION

MULTI SLICE CT SCAN

- 4D CT
- ANGIOGRAPHY
- GUIDED FNAC
- HRCT
- FISTULOGRAM
- VRT
- WHOLE BODY ONCO CT

Dr Rohini Kumar Bulle
MD radiology, CEO IMax group of diagnostics Ex-consultant
Breach Candy hospital, Mumbai

SAI KRISHNA NETHRALAYA

SAI KRISHNA NETHRALAYA

Super Speciality Eye Care Centre
RPGT ROAD, HINDUPUR - 515 201 (AP)
E-mail:dr.jinka9909@gmail.com
Mob: 8886467272, Ph:08556-224686

FACILITIES AVAIIABLE

1.Cornea 2.Retina 3.oculoplasty 4.cataract 5.ROP Screening 6.Pediatric Ophthalmolagy

- CATARACT CLINIC
  MICS/Phaco emulsification
  cataract surgey No stitch/No bandage/NO injection
  Monofocal/Toric/Multifocal.
  SICS (Sutureless Incisional Cataract Surgey)
- Squint and Oculoplasty
- Vitreo Retinal Services
  1.OCT
  2.Avastin Injection
  3.Green lasers
  4.Vitreo Retinal procedures
- Glaucoma Clinic
  Medical and Surgical Procedures



Paediatric Opthalmic
Clanic Refractive Procedure
1.Lasik laser
2.Femtosecond lasik
3.Smile
ICL
C3R

- Opticals
- Low visual aids
- Contact Lenses
- Community Services

ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్

- PENSIONERS
- STATE GOVT EMPLOYEES
- WORKING JOURNALISTS
- REEMBURSEMENT FOR STAE GOVT EMPLOYEES
- YSR AROGYASRI

Dr.Krishna Mohan
M.B.B.S., D.O.M.S.,
Employees Health Schece

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

శ్రీ అగస్త్య ఊపిరితిత్తుల హాస్పిటల్

AGASTYA CHEST HOSPITAL — HEALTHY LUNGS | HEALTHY LIFE

డోర్ నెం.17-4-26, ఆర్.పి.జి.టి. రోడ్డు, ఓం డయాగ్నస్టిక్ సెంటర్, హిందూపురం, సెల్: 9515628082.

పిఎఫ్‌టి, ఈసిజి సదుపాయం కలదు.

త్వరలో బ్రాన్‌కోస్కోపి సదుపాయం



మా ప్రత్యేకతలు:

- దగ్గు, గళ్ళు
- ఆస్తమ (ఉబ్బసం) ఆయాసం, అలర్జీ
- ఛాతినొప్పి, దగ్గినప్పుడు రక్తం పడుట
- టి.బి. సిఓపిడి, జ్వరం
- పిల్లికూతలు
- ఇసోనఫిలియా
- కరోనా (COVID) నిమ్ము
- ఊపిరితిత్తులలో
- నిమ్ము, నీరు, చీము చేరుట
- నిద్రలో గురక సమస్యలు
- పొగ త్రాగుట వలన వచ్చు సమస్యలు
- ఇంటర్ట్సిసియల్ సమస్యలు (I.L.D.)
- స్లీప్ డిజార్డర్స్
- శ్వాస రుగ్మతలు

డా॥ వి.తేజ స్వరూప్
M.B.B.S., M.D.,
ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు
Ex. Senior Resident
Siddhartha Government Hospital, Vijayawada (SMC)

డా॥ అబ్బూరి స్రవంతి
B.D.S., MDS ORAL & MAXILLOFACIAL SURGERY
స్త్రీల వైద్య నిపుణులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్
గవర్నమెంట్ హాస్పిటల్, హిందూపురం.

వైద్య వృత్తికి ఆదర్శం బిసి.రాయ్

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-హిందూపురం

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, బెంగాల్‌కు చెందిన సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జూలై 1వ తేదీన జన్మించారు. యాదృశ్చికంగా అదే రోజున ఆయన తుదిశ్వాస విడిచారు. వైద్య వృత్తికి ఆదర్శంగా నిలిచిన బిసి రాయ్‌కు నివాళిగానే భారత ప్రభుత్వం ఆ రోజును జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. 1991 నుండి మనదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా రాయ్ తన సర్వస్వాన్నీ సమాజ అభ్యున్నతికి వెచ్చించారు. వైద్య వృత్తిలో ప్రజలకు విశేష సేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శంగా నిలిచారు. వైద్య వృత్తి పట్ల ఆయన నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయితీ అద్వితీయమైనవి. డాక్టర్ రాయ్ 1882 జులై 1న పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942లో కోల్‌కతా విశ్వవిద్యాలయ ఉప కులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో భారతరత్న పురస్కారం అందుకున్నారు. 1962 జూలై 1న 80 ఏళ్ల వయస్సులో ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

రోగి, వైద్యుని బంధం వాణిజ్య అంశం కాకూడదు

డాక్టర్ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్య వృత్తిని సేవాదృక్పథం, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించటానికి కృషి చేయాలి. నాడు రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించేవారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి చూస్తున్నారు. వైద్యం వ్యాపారమైపోయింది. వైద్యుడు-రోగి సంబంధం వాణిజ్య అంశంగా తయారైంది. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే అన్నీ వృధానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి తన దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణకు డబ్బులు ఖర్చు చేసేందుకు, సమయాన్ని వెచ్చించేందుకు పెద్దపీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్ని శోధించి రోగానికి కారణాలేమేమిటో ఖచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల వైద్యుని పాత్ర కూడా వేగంగా మారిపోయింది. స్పెషలైజేషన్స్ బాగా పెరిగిపోయాయి. మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు పెరుగుతున్నాయి. ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మెరుగుపడ్డాయి. మరోవైపు కుటుంబ వైద్యులు కనుమరుగవుతున్నారు. రోగికీ, వైద్యునికీ మధ్య అంతరం పెరుగుతోంది. అలాగే వైద్యంలో ఆధునీకరణ ఫలి తాలు, నూ తన ఆవి ష్కరణలు సా మాన్యులకు అందడంలేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్య రంగాన్ని బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు. ఈరంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అమలవుతోంది. వైద్య విద్యాభ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవుతోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యతనిస్తున్నాయి. డబ్బున్నవారికీ, డబ్బులొచ్చే జబ్బులకూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. డబ్బులేనోళ్లకూ, డబ్బులు రాని జబ్బులకూ వైద్యం దూరమైపోతోంది. అనేక సమస్యలు కూడా వైద్యరంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్య రంగంలో అభివృద్ధిని రెండు పార్శ్వాలుగా చూడొచ్చు. మంచి చెడూ రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కరోనా సమయంలో వైద్యులవైపు చూసిన ప్రపంచం

ప్రపంచం యావత్తూ వైద్యులవైపు చూస్తోంది. రకరకాలుగా ప్రజల్ని పీడిస్తున్న, కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధుల బారి నుండి తమను రక్షించేది వైద్యులేనని నమ్ముతోంది. సునామిలా ప్రపంచాన్ని చుట్టేసి అతలాకుతలం చేసిన కరోనా బాధితులకు ముందు వరుసలో ఉండి వైద్యసేవలు అందించిన వైద్యులకు శిరస్సు వంచి మోకరిల్లుతోంది. మృత్యు అంచుల్లోకి వెళ్లిన పజలకు తమ చికిత్స ద్వారా పునర్జన్మను ప్రసాదించిన దేవుళ్లుగా కొలుస్తోంది. కరోనా నుండి మానవాళిని రక్షించేందుకు తమ జీవితాలను సైతం ఫణంగా పెట్టిన వారికి చేతులెత్తి మొక్కుతోంది. ఇప్పుడు వచ్చిన సమస్యకు పరిష్కారం చూపేది శాస్త్ర విజ్ఞానం తప్ప మరొకటి కాదని నమ్ముతోంది. కరోనా సమయంలో ప్రపంచం విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వైద్యులు, వైద్యసిబ్బంది సేవలను కొనియాడక తప్పదు. జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వారి సేవలను మననం చేసుకోవడం మన కర్తవ్యం.

ఉమ్మనీరుతో అపాయం

అవగాహనతో వ్యవహరిస్తే ఉపయోగం

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 13 మిలియన్ల మంది శిశువులు నెలల నిండక ముందే జన్మిస్తున్నారు. వారిలో 11 మిలియన్ల మంది శిశువులు కేవలం ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోనే జన్మిస్తున్నారు. 2005లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్న శిశువులు పది శాతం ఉన్నారు. ప్రతి సంవత్సరం సుమారు నాలుగు మిలియన్ల మంది శిశువులు పుట్టగానే వివిధ కారణాలతో చనిపోతున్నారు. వారిలో 28 శాతం మంది శిశువులు గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్నారు.

నెలలు నిండక ముందే శిశువులు జన్మించడానికి ప్రధాన కారణం

ఉమ్మనీరు కారటం లేదా లీకవడం గర్భిణీ స్త్రీలలో అతిసాధారణ సమస్య. అయితే వీలైనంత త్వరగా చికిత్స అందించాలి. అందించకపోతే బిడ్డ, తల్లికి తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముంది. గర్భస్థ మావి లేక పోషణావయవం, బొడ్డు తాడు, ఉమ్మనీరు గర్భంలోని శిశువుకు జీవనాధారం. ఉమ్మనీరు శిశువుని కాపాడుతూ కండరాలు, ఊపిరితిత్తులు, జీర్ణక్రియ తదితర అంగాలు ఏర్పడటానికి సహకరిస్తుంది. గర్భం ధరించిన 12 రోజుల్లో ఉమ్మనీరు సంచి నిర్మాణం జరిగి తద్వారా ఉమ్మనీరు విడుదల అవుతుంది. ఉమ్మనీరు గర్భస్థ శిశువుకు కదలికలకు, శ్వాస తీసుకోవడానికి దోహదపడుతుంది. 32 నుంచి 33 వారాలు వచ్చే సరికి ఉమ్మనీరు క్రమంగా పెరుగుతూ ఉంటుంది. సాధారణ ఉమ్మనీరు పరిమితి 800 మిల్లీలీటర్ల నుంచి 1000 మిల్లీ లీటర్లు. గర్భం దాల్చిన రెండు వారాల్లోపు ఉమ్మనీరు సంచి క్రమంగా నీటితో నిండుతుంది. పది వారాల తర్వాత ఈ ద్రావణంలో ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్‌లు, లిపిడ్స్, ఫాస్ఫులిపిడ్స్, యూరియా, ఎలక్ట్రోలైట్లు కలయికతో పిండం వృద్ధి చెందడం మొదలవుతుంది. 8 నుంచి 11 వారాల పిండం ఉమ్మనీరు మింగటం, మూత్ర విసర్జన చేయడం జరుగుతుంది. 34 వారాలు వచ్చేసరికి ఉమ్మనీరు శాతం పెరిగి సుమారు 800 మిల్లీ లీటర్లకు చేరుకుంటుంది. 40 వారాలు వచ్చేసరికి ఇది 600 మిల్లీ లీటర్లకు పడిపోతుంది. సాధారణంగా 40 వారాలు పూర్తి అయిన తర్వాత శిశువు జన్మిస్తుంది.

గర్భంలో సమస్యలు

ఆరోగ్య సమస్యలు గర్భధారణ సమయంలో కీలకమైనవి. కొందరు స్త్రీలలో గర్భం దాల్చక మునుపే ఆరోగ్య సమస్యలుంటాయి. మరి కొందరిలో గర్భందాల్చిన తర్వాత మొదలవుతాయి. వీటిలో ఉమ్మనీరు కారటం లేదా లీకవడం ఒక ప్రధాన సమస్య. ఉమ్మనీటి సంచి అపరాయువు పగిలిపోవడం వల్ల శిశువు తలకి ఎదురుగా నీరు విడుదల అవుతుంది. ఇది నెలలు నిండిన తర్వాత జరిగే దానిని 'స్పాన్‌టేనియస్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు. నెలలు నిండక ముందు అంటే 37 నుంచి 38 నెలల కంటే ముందు జరిగితే 'ప్రీమెచ్యూర్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు.

కారణాలు ... బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ లేక గాయాలు లేదా ఉమ్మనీటి సంచి నిర్మాణంలో లోపాలు ఆమ్నియోసెంటిసిస్ టెస్టు కూడా ఒక కారణం. ఈ టెస్టు వల్ల సాధారణంగా పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడానికి ఈ టెస్టు చేస్తారు. ఇందులో గర్భసంచిలోకి సూదిని గుచ్చి ఉమ్మనీటిని తీసి ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నిసార్లు ద్రావకాలు అధికంగా విడుదల అవుతాయి. మరి కొన్ని సందర్భాల్లో చుక్కలుగా నీరు ఉబికి వస్తుంది. ఇది ఒక తీవ్రమైన సమస్య. దీన్ని వీలైనంత తర్వగా పరిష్కరించాలి. లేనిపక్షంలో ఉమ్మనీరు తగ్గి నెలలు నిండకు ముందే శిశువు జన్మించడానికి కారణం అవుతుంది. ఉమ్మనీటి సంచికి రంధ్ర పడి ఉమ్మనీరు కారటం ప్రారంభించిన 24 గంటల్లోనే పిండం ఇన్‌ఫెక్షన్‌కి గురయ్యే అవకాశముంది. గర్భం దాల్చిన తొలినాళ్లలోనే ఉమ్మసంచికి రంధ్రం పడితే పిండం వృద్ధికి అవరోధం ఏర్పడే అవకాశాలున్నాయి. కొన్నిసార్లు ఉమ్మ సంచికి రంధ్రం పడినప్పుడు దానంతట అదే నయం అవ్వొచ్చు.

జాగ్రత్తలు ...

కొన్ని సందర్భాలలో యూరిన్ లీకేజిని కూడా గర్భిణులు ఉమ్మనీరు లీకేజిగా భావించి ఆపోహపడతారు. దాదాపుగా 60 శాతం ఇలాంటి ఫిర్యాదులే ఉంటాయి. ఉమ్మనీరు లేకేజీని గుర్తించడానికి సరైన పద్ధతి లేని కారణంగా వెంటనే డాక్టర్ సంప్రదించడం ఉత్తమం. మందులు చికిత్స పూర్తిగా కారణాలను బట్టి ఉంటుంది. ఉమ్మనీరు పరీక్ష ఫలితం ఆధారంగా చికిత్స ఉంటుంది. ఈ పరీక్షను వైద్యులు చేస్తారు. సాధారణ స్థాయికంటే ఉమ్మనీరు తక్కువున్నప్పుడు ఎక్కువ నీళ్ల తీసుకోవాలి.

డాక్టర్ నీరజ

-డాక్టర్ నీరజ,
గైనకాలజిస్టు జిల్లా ప్రభుత్వ అసుపత్రి

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

ఆగిపోయే ఊపిరిని నిలుపే దైవం మీరు
ప్రాణం పోసి చిరునవ్వుతో ధైర్యం నింపే
డాక్టర్లు మీరు మీ అందరికీ
జాతీయ వైద్యుల దినోత్సవ
శుభాకాంక్షలు.

మీ...

పెద్దకొట్టాలపల్లి
గ్రామ ప్రజలు

విడపనకల్లు (మండలం)
అనంతపురం జిల్లా

డాక్టర్ డే శుభాకాంక్షలు

కనిపించని ఆ దేవుడు ఊపిరి పోస్తాడు !
కనిపించే ఈ వైద్యుడు మనకు పునర్జన్మను ప్రసాదిస్తారు.

ప్రజాశక్తి అభిమానులు
గుడిబండ మం॥ సత్యసాయి జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

రేణుక హాస్పిటల్

క్రిష్ణ కాంప్లెక్స్, ఆర్.యస్.రోడ్, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా, సెల్:7330979070

మా ప్రత్యేకతలు:
షుగర్ వ్యాధి, రక్తపోటు (బిపి), థైరియిడ్, జ్వరాలు, ఛాతినొప్పి, కడుపు నొప్పి, కడుపులో మంట, మలబద్ధకం, విరేచనాలు, వాంతులు, ఉబ్బసం, రక్తహీనత, కామెర్లు, దగ్గు, జలుబు అన్నిరకములైన నొప్పులు, అన్ని రకములైన చర్మ సమస్యలు, ఊపిరితిత్తుల సమస్యలు చూడబడును.

డా॥ రేణుకరెడ్డి
జనరల్ ఫిజీషియన్
మరియు షుగర్ వ్యాధి నిపుణులు

డాక్టర్ డే శుభాకాంక్షలు

ఇతరుల ప్రాణాలను కాపాడటానికి ఎల్లప్పుడూ
రెడీగా ఉండే వారే మన వైద్యులు.
అలాంటి వైద్యులందరికీ నా మా హృదయపూర్వ శుభాకాంక్షలు.

ప్రజాశక్తి అభిమానులు
మడకశిర మం॥ సత్యసాయి జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

అమీర్ నర్సింగ్ హోమ్

వాటర్ ట్యాంకు రోడ్డు, కదిరి

Ent Orthopedic
General surgery
Polytruma

డా॥ అమీర్ హంజా

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషుల్ని
బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ
చేస్తున్న వైద్యులకు నమస్కరిస్తూ...
జాతీయ వైద్యుల దినోత్సవ
శుభాకాంక్షలు.

మీ...

పాల్తూరు
గ్రామ ప్రజలు

విడపనకల్లు (మండలం)
అనంతపురం జిల్లా

ఆశ హాస్పిటల్స్

Managed by VANAMALI GROUP

యల్లనూరు రోడ్, తాడిపత్రి - 515 411, ఫోన్: 08558-226688.

మా హాస్పిటల్ నందు లభించు వైద్య సేవలు

- ★ తాడిపత్రి పట్టణంలో అల్ట్రాసౌండ్ మరియు సి.టి స్కాన్ కలిగిన ఏకైక ఆసుపత్రి ఆశ హాస్పిటల్స్
- ★ డా॥ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ సదుపాయం కలదు.
- ★ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సదుపాయం కలదు (EHS)
- ★ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఫీజు రీ-ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.
- ★ అత్యాధునిక వసతులతో అన్నిరకాల వైద్యం అందించే ఏకైక ఆసుపత్రి ఆశ హాస్పిటల్స్

24/7 EMERGENCY SERVICE

రీయంబర్స్‌మెంట్ ఇన్సురెన్స్ సౌకర్యం కలదు

డా॥ శ్రావణ్ కుమార్
PGC-PC RheumatologyPain
Management Specialist
Aasha Hospital

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ANJAN KUAR ORTHO & NEURO CARE REHABILITATION CLINIC

Near Sreenivasa Talkies HINDUPUR
Cell: 9032775259

Our Services:
Joint pains, Cervical Spondylities, Lumber Spondylosis, Sciatica pain, joint Sprain, Joint Dislocation, paralysis, Bell's Palsy, Osteopathy Treatments are Available.

ఆర్థోపెడిక్ అండ్ ఫిజియో థెరపి సౌకర్యము కలదు



Dr.P.Anjan Kumar
M.P.T (Ortho), P.G.Dip in Emergency Care.
P.G.Dip in Osteopathy (Canada)
Diploma in Orthopedic Medicine (Europe)
Master of chiropractic (sweden)
(Ex Bone and Joint life Hospitals Chennai)

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

ఇతరుల ప్రాణలను కాపాడటానికి ఎల్లప్పుడు
రెడీగా ఉండేవారే మన వైద్యులు అలాంటి
మన డాక్టర్లు అందరికీ మా హృదయపూర్వక
జాతీయ వైద్యుల దినోత్సవ
శుభాకాంక్షలు.

మీ...

విడపనకల్లు
గ్రామ ప్రజలు

విడపనకల్లు (మండలం)
అనంతపురం జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ వారి జీవన ప్రమాణాలను పొడిగిస్తూ...
మెరుగైన సమాజం కోసం కృషిచేస్తున్న వైద్యులకు ప్రపంచ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు.

డా॥ షేక్ ఎం.డి. హుసేన్
MBBS, M.S. & Laproscopic Surgeon

ఎస్.ఎం. మెడికల్ జనరల్ స్టోర్ లైఫ్‌లైన్ ల్యాబ్
ఆర్.ఎస్. రోడ్డు, కదిరి, సెల్: 9121744074

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

NARAYANA HRUDHAYAM
CARDIAC & DIABETIC CARE CLINIC

Lane Beside Honda Show Room, RPGT/RTC Colony, HINDUPUR, Cell: 9652031203.

Dr. G.L.Narasimha Reddy
Noninterventional Cardiologist
MBBS, PGDCC (Cardiology)
PGDHSc sc in Diabetology
CCEBDM (Diabetology)
Certificate course in (Heart Attack) from American College of Cardiology Certificate ourse in Hypertension From American College of Cardiology

- -హార్ట్‌ఎటాక్, గుండె సంబంధిత అన్ని వ్యాధులు.
- -బిపి, మధుమేహం, కొలస్ట్రాల్ సంబంధిత వ్యాధులు చూడబడును.
- -అన్ని రకముల నరాలకు సంబంధించిన వ్యాధులు చూడబడును.
- -ఎమెర్జెన్సీ కేసులు అన్ని వేళల చూడబడును.

మొబైల్‌తో పెను ప్రమాదం..

సెల్‌ఫోన్‌లో కార్టూన్లో, రైమ్సో పెడితేగాని... చిన్న పిల్లాడు తిండి తినని రోజులివి. చిన్న పిల్లలు మొదలుకొని ప్రతీ ఒక్కరికీ... అవసరం ఉన్నా, లేకపోయినా సెల్‌ఫోన్ ఒక వ్యసనంగా మారింది. చేతిలో ఫోన్ ఉంటే చాలు ఏమి తింటున్నామో తెలీకుండానే తింటున్నాం. ప్రతీ విషయానికి ఫోన్ ద్వారానే పరిష్కారం వెతుక్కుంటున్నాం. ఎప్పుడూ ఫోన్ మనవద్ద ఉండాల్సిందే. చివరకు పడుకునే సమయంలోనూ ఫోన్‌ను పక్కనే పెట్టుకుంటున్న కాలం ఇది. అయితే ఇలాంటి వారికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్యాన్సర్ మాత్రమే కాదు ... కంటి, వినికిడి సమస్యలు, జ్ఞాపకశక్తి సమస్యలు కూడా అధికంగా వస్తాయి

దుష్ఫరిణామాలు...

మొబైల్ నుంచి వెలువడే అధిక రేడియేషన్ వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా మెదడు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మెదడు క్యాన్సర్ మాత్రమే కాకుండా ఇతర అవయవాల మీద కూడా దీని ప్రభావం ఉంటుంది. ఇప్పటికే చాలామంది స్మార్ట్‌ఫోన్ వాడకందారులు క్యాన్సర్ బారినపడ్డారు. శాస్త్రీయ అధ్యాయనాలు కూడా దీన్ని రుజువు చేస్తున్నాయి. అందువల్ల రేడియో తరంగాలకు వీలైనంత దూరంగా ఉండటం మంచిది. మనలో చాలా మంది నిద్రించే సమయంలోనూ... ఫోన్‌ను పక్కనే పెట్టుకుని నిద్రిస్తారు. దీనివల్ల శరీరం రేడియేషన్ ప్రభావానికి గురవుతుంది. నిద్రించే సమయంలో ఫోన్‌ను వీలైనంత దూరంగా పెట్టడం మంచిది.

కొందరు ఫోన్ చార్జింగ్ పెట్టుకొని మాట్లాడుతుంటారు. ఇది మరీ ప్రమాదకరం... దీనివల్ల అధికస్థాయిలో రేడియేషన్ విడుదలవుతుంది. ఒక్కోసారి ఫోన్ పేలిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. పడుకునే ముందు ఫోన్ చూడటం వల్ల ఫోన్ నుంచి వచ్చే కాంతితో కంటి సమస్యలు తలెత్తుతాయి. ఫోన్ ఎక్కువగా మాట్లాడడం వల్ల వినికిడి సమస్యలు కూడా ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఎంతో మందిలో రేడియో తరంగాల కారణంగా మొదడులో కణతులు కూడా ఇటీవల కాలంలో కనపడుతున్నాయి. సెల్ ఫోన్ ప్రాభావం గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో వుంది. న్యూరో విభాగంలో ఇటీవల కాలంలో మొబైల్ ద్వారా వచ్చే అనేక రుగ్మతలతో ప్రజలు తమ వద్దకు వస్తున్నారు. మొబైల్‌ను తగినంత దూరం పెట్టటం శ్రేయస్కరం.

అన్ని రకాల జబ్బులకు మెరుగైన వైద్యం

డాక్టర్ బి.కుమార్ బాబు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలోని శ్రేయస్ క్లినిక్ లో అన్ని రకాల జబ్బులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు డాక్టర్ బి.కుమార్ బాబు పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ వైద్య రంగంలోకి వచ్చిన తరువాత సామాజిక బాధ్యతగా సామాన్య ప్రజలకు ఉచిత అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది కూడా శ్రేయస్ క్లినిక్ ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వైద్యసేవలతో పాటు ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. అక్కడ కూడా నయం కాని జబ్బులకు తమ క్లినిక్లో వైద్యం అందిస్తుండటంతో తమ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడిందని చెప్పారు. వీటితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. కోవిడ్ −19 సందర్భంగా తమ శ్రేయస్ క్లీనిక్ ద్వారా ధర్మవరం ఆర్డీవో సహకారంతో ఏర్పాటు చేసిన . 50 పడకల కోవిడ్ ఐసోలేషన్

డాక్టర్ బి.కుమార్ బాబు

రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఆర్డీటీ ఆసుపత్రికి రూ. 2 లక్షలు విలువ చేసే పిపిఇ కిట్లు, ఎన్. 95 మాస్కులు అందజేసినట్లు వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం, వ్యాయామం, తగినంత నీరు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.తమ ఆసుపత్రి తరుపున 25 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆరు నెలల పాటు ఉచిత భోజనం, ప్రోటీన్స్‌తో కూడిన భోజనాన్ని అందించామని చెప్పారు.

పక్షవాతంపై అవగాహన అవసరం

పక్షవాతం నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధి. శరీరంలోని వివిధ అవయవాలు ప్రయత్నపూర్వక చలనాలను కోల్పోయే రుగ్మతను పక్షవాతము (పెరాలసిస్) అంటారు.

బిగుసుకుపోవడం, మూతి వంకర తిరిగి పోవడం, కాళ్ల చేతులు మెలితిరిగి పోవడం, గుండె పనిచేయకపోవడం ఇలా శరీరంలో ప్రతి అవయవంపై పక్షవాత ప్రభావం ఉంటుంది. ప్రపంచంలో ప్రతి ఆరుగురిలో ఒకరికి వారి జీవిత కాలంలో పక్షవాతం వస్తుంది. ప్రతి ఆరు సెకెండ్లకు ఒకరు పక్షవాతంతో మృతి చెందుతున్నారు. మన దేశంలోనూ ఈ వ్యాధి వల్ల రోజుకు రెండు వేల మంది చనిపోతున్నారు. కేవలం 10 శాతం మందికే పక్షవాతంపై అవగాహన ఉంది. దీని వల్ల సగానికి పైగా తమ పని కూడా చేసుకోలేనంతగా అంగవైకల్యానికి గురవుతున్నారు. పక్షవాతంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా అక్టోబరు 29న వరల్డ్ స్ట్రోక్ డేను నిర్వహిస్తున్నారు. గతంలో ఈ వ్యాధి పదుల్లోనే కనిపించేది. ప్రస్తుతం పక్షవాతం కేసుల్లో 25 నుంచి 30 శాతం వరకు చిన్నవయసు వారుంటున్నారు. అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి, ధూమపానం, మద్యపానం, అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బులు, ఊబకాయం ఉన్నవారికి పక్షవాతం రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. కళ్లు తిరగటం, తాత్కాలికంగా దృష్టి మందగించడం, లేదా రెండుగా కనిపించడం, కాళ్లు, చేతులు ఉన్నట్లుండి బలహీనంగా అవడం, మాటల్లో తడబాటు వంటివన్నీ పక్షవాతానికి ముందస్తు సంకేతాలు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే కనీసం గంటలోపు స్ట్రోక్ యూనిట్ సౌకర్యం ఉన్న వైద్యశాలకు తీసుకురాగలిగితే వారికి త్రాంబోలైటిక్ థెరపీ ద్వారా రక్తప్రసరణ పునరుద్ధరించి, మెదడు ఎక్కువగా దెబ్బతినకుండా కాపాడవచ్చు. అయితే దురదృష్టవశాత్తు ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడం వల్ల 10 శాతం మంది కూడా గంటలోపు ఆసుపత్రికి రావడం లేదు. కొన్ని వ్యాధుల్లో లక్షణాలు ముందే బయటపడతాయి. వాటిని గుర్తించి త్వరగా చికిత్స తీసుకోగలిగితే నష్టాన్ని నివారించడానికి సాధ్యమవుతుంది. అలాంటి సమస్యల్లో ముఖ్యమైనది పక్షవాతం (స్ట్రోక్). పక్షవాతానికి సంబంధించిన లక్షణాలు కనిపించినపుడు మొదటి మూడుగంటల్లో ఆసుపత్రికి చేరుకోగలిగితే మెదడుకు నష్టం జరగకుండా కాపాడుకోవచ్చు.

పక్షవాతం లక్షణాలు....

మెదడుకు రక్తసరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు కొన్ని లక్షణాలు బయటపడతాయి. ఈ లక్షణాల సమూహాన్ని కలిపి స్ట్రోక్ అని పిలుస్తారు. మెదడులోని రక్తనాళాల్లో క్లాట్ ఏర్పడటం మూలంగా రక్తసరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. స్ట్రోక్ వచ్చిన వారిలో మెదడుకు రక్తం సరఫరా తగ్గడం వల్ల సమస్య ఉత్పన్నమవుతుంది. రక్తం సరఫరా తగ్గడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందదు. ఫలితంగా మెదడు నుంచి సంకేతాలు అందక కొన్ని అవయవాలు పనిచేయడం మానేస్తాయి. తిమ్మిర్లు రావడం, ఒక కాలు, చేతిలో శక్తి తక్కువ అయినట్లు అనిపించడం, శరీరంలో ఒకవైపు ఈ లక్షణాలు కనిపించడం జరుగుతుంది. మాట్లాడలేకపోతారు. ఇతరులు చెప్పింది అర్థం. చేసుకోలేకపోతారు. చూపు మసకబారుతుంది. నడవాలని లేచినపుడు బ్యాలెన్స్ తప్పినట్టు అవుతుంది. తీవ్రమైన తలనొప్పి మొదలవుతుంది. 45 ఏళ్లు పైబడిన వారిలో రిస్క్ ఇంకా ఎక్కువగా ఉంటుంది. 55 ఏళ్లు పైబడిన స్త్రీలలో రిస్క్ మరింత ఎక్కువ ఉంటుంది.

కుటుంబ చరిత్ర.....

తల్లిదండ్రులు, అన్నాచెల్లెళ్లు, తాతయ్య, నానమ్మలో ఎవరైనా స్ట్రోక్ బారినపడినట్లయితే పిల్లలకు వచ్చే అవకాశాలు ఎక్కువే ఉంటాయి. ఒకవేళ తండ్రి లేక అన్న 55 ఏళ్లు పైబడకముందే, తల్లి లేక చెల్లి 65 ఏళ్లు పైబడక ముండే హార్ట్ ఎటాక్ బారినపడినట్లయితే పిల్లలకు రిస్క్ ఎక్కువే ఉంటుంది. రక్తపోటు 140/90 కన్నా ఎక్కువున్నా, రక్తపోటు ఎక్కువ ఉందని వైద్యులు ధ్రువీకరించినా రిస్క్ పెరిగినట్లే. పొగతాగే అలవాటు ఉన్నా జాగ్రత్తపడాల్సిందే. మధుమేహం....ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ 126 ఎమ్/డీఎల్ ఉంటే స్ట్రోక్ వచ్చే అవకాశాలు పెరుగుతున్నట్లే.. కొలెస్ట్రాల్ స్థాయి 240 ఎమ్ జీ/డీఎల్ ఉన్నా.. మంచి కొలెస్ట్రాల్ (హెచ్ఎల్) 40 ఎమ్ జీ/డీఎల్ కంటే తక్కువ ఉన్నా ముప్పు ఉన్నట్లే. రోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయకపోయినట్లయితే స్ట్రోక్ వచ్చే పెరుగుతుంది.ఎత్తుకు తగిన బరువు కన్నా 10 కేజీలు అదనంగా ఉన్నా రిస్క్ ఉంటుంది.

ఆరోగ్య చరిత్ర...

గతంలో ఒకసారి స్ట్రోక్, ట్రాన్సియెంట్ ఇస్కెమిక్ అటాక్ వచ్చింది. కాని రక్తనాళాలకు సంబంధించిన జబ్బు ఉంది. ఎర్రరక్తకణాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. సికిల్ సెల్ ఎనీమియా ఉంది. ఒకసారి హార్ట్‌ఎటాక్ వచ్చింది. ఇలాంటి మెడికల్ హిస్టరీ ఉన్నవారిలో స్ట్రోక్ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ రిస్క్ ఫ్యాక్టర్స్ ఎక్కువగా ఉన్నట్లయితే స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీవనవిధానంలో మార్పులు చేసుకోవాలి.

ముఖ పక్షవాతం...

ముఖ కండరాలకు సరఫరా చేసే ఏడవ క్రేనియల్ నాడీకి వచ్చే సమస్యలు (ఇన్ ఫ్లమేషన్) వల్ల మూతి వంకరపోతుంది. ఈ సమస్యనే వైద్య పరిభాషలో బెల్స్ పాల్సి అంటారు. చలికాలంలో రాత్రిళ్లు బస్సులో ప్రయాణిస్తుంటే కిటికి పక్కన కూర్చున్న వారి చెవిలోకి చలిగాలిపోయి నరంపై ఒత్తిడి తగిలి బెల్స్ పాల్సి వచ్చే అవకాశం ఉంది. "హెర్పస్ జోస్టర్ వైరస్' ఇన్ఫెక్షన్ కొన్ని సందర్భాల్లో సమస్యగా మారొచ్చు. బెల్స్ పాల్సి (ముఖ పక్షవాతం) కి గురైన వారిలో ముఖంలో ఒకవైపు కండరాలు చచ్చు బడిపోతాయి. చెవి దగ్గర కొద్దిగా నొప్పి ఉంటుంది. పెదవుల చుట్టూ తిమ్మిర్లు, కళ్లు ఎండిపోయినట్లు వుండొచ్చు. నాలుక పక్కకు ఉంటుంది. కన్ను మూయలేక పోవడం వల్ల దుమ్ముపడి ఇరిటైటిస్ అనే సమస్య వచ్చి కళ్ల వెంట నీరు కారుతుంది. కుడివైపు ముఖ పక్షవాతం వచ్చినవారు నవ్వినప్పుడు మూతి ఎడమవైపునకు లాగినట్లు వంకరపోయి కనిపిస్తుంది. బెలూన్ ఊదలేకపోవడం, నోటి నుంచి చొంగ కారడం, దవడలో ఆహారం ఉంచుకోలేకపోవడం జరుగుతాయి. మాటలో మార్పు కనిపిస్తుంది. నుదురు మీద ముడతలు ఏర్పడవు. ఈల వేయలేరు. పెదవుల్లో కదలికలు మందగిస్తాయి.

మెదడులో సునామీ

పక్షవాతం వచ్చినప్పుడు ప్రతి సెకనుకు 32 వేల నాడీకణాలు చనిపోతాయి. ఆ లెక్కన నిమిషానికి 19లక్షల నాడీ కణాలు చనిపోతాయి. అదే నిమిషం సమయంలో నాడీకణాల −న్యూరాన్లు మధ్య జరిగే 14 వందల భావ ప్రసారాలు నిలిచిపోతాయి. అంతే సమయంలో మైలినేటెడ్ ఫైబర్స్ ద్వారా 7.5 మైళ్ల దూరం ప్రయాణించాల్సిన ఆలోచనలను మెదడు నష్టపోతుంది. మెదడుకు రక్తాన్ని చేరవేసే ధమనుల్లో రక్తపు గడ్డలు అడ్డుపడి, మెదడుకు రక్త ప్రసారం తగ్గిపోవడమే పక్షవాతానికి మూలం. పక్షవాతంతో మెదడుకు తీవ్ర నష్టం కలిగే అవకాశం నాడీకణాలు మరణించే సంఖ్యపైనే ఆధారపడి ఉంటుంది. అందుకే

డాక్టర్ వెంకటరమణ నాయక్

పక్షవాతం లక్షణాలు కనబడిన వెంటనే ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ముఖ్యంగా పక్షవాతానికి గురైన మొదటి మూడు గంటల్లో రక్తపు గడ్డలను కరిగించే మాత్రలను వేసుకుంటే, దీనివల్ల అవయవాలు చచ్చుబడిపోవడం లాంటి నష్టాలు చాలావరకు తగ్గుతాయి. శరీరంలోని ఏదైనా అవయవానికి ఇలా రక్తం సరఫరా చేసే నాళంలో అడ్డంకి ఏర్పడితే అవయవానికి సంబంధించి స్ట్రోక్ సంభవిస్తుంది. స్ట్రోక్స్ గుండెపోటు, పక్షవాతం ముఖ్యమైనవి. తర్వాత ఊపిరితిత్తులు, కాళ్లలో ఇలాగే రక్తం గడ్డకట్టే సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.

పక్ష వాతానికి ముఖ్యమైన కారణాలు

అధిక రక్తపోటు, మెదడుకు రక్తసరఫరాలో అంతరాయం, పోలియో వంటి వైరస్ సంబంధిత రోగాలు, ప్రమాదాలు, వెన్నెముకలలోని కొన్ని లోపాలు, కొన్ని రకాల విష పదార్థాలు నిత్యం గర్భ నిరోధక మాత్రలు వాడే మహిళలు, యువతుల్లో పక్షవాతం వచ్చే అవకాశాలు రెండు రెట్లు అధికంగా ఉంటాయి. పక్షవాతాన్ని గమనించిన వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స చేసుకుంటే దాన్ని నివారించే అవకాశం ఉంది.అన్ని రకాల వైద్య చికిత్సలు అందుబాటులో ఉండే వైద్యశాల అయితే ఇలాంటి వారికి ఉత్తమం. హిందూపురం పట్టణంలో ఆర్ పి జి టి రోడ్డులోని జతీన్ హాస్పిటల్లో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి. రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

వెంకటరమణ నాయక్,
జనరల్ ఫిజీషియన్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలకు కేరాఫ్...

'శ్రీరాఘవేంద్ర మల్టీస్పెషాలిటీ' హాస్పిటల్

ప్రజాశక్తి-హిందూపురం

ఆర్థరైటిస్ ముఖ్యంగా రెండు రకాలు. ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్.. ఆస్టియో ఆర్థరైటిస్ యాంత్రిక జీవన విధానం, విటమిన్లు, క్యాల్షియం లోపం, వయసు, ఇతర ఆరోగ్య కారణాల వల్ల ఉంటుంది. రుమటాయిట్ ఆర్థరైటిస్‌కు కేవలం జన్యుపరమైన కారణాలే ముఖ్యం. ఇది వంశపారంపర్యంగా కూడా రావచ్చు. అయితే ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే నయం చేసుకోవచ్చు. అందుకు హిందూపురం పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని రకాల వసతులతో సర్జరీలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. కీళ్ల అరుగుదల, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు, కీలు వంకరపోవడం ఆర్థరైటిస్ వ్యాధి ముఖ్య లక్షణాలు. కీళ్లవ్యాధులను ఎక్సరే, రక్త పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. కీళ్ల అరుగుదలకు కారణాలపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు జన్యుపరమైన కారణంగా కీళ్ల వాతాన్ని గుర్తించారు. మిగిలిన వారిలో ఎక్కువ శాతం మధుమేహం కారణమని అధ్యయనాలు వెల్లడించాయి. డయాబెటిస్‌తో పాటు కీళ్ల నొప్పుల నియం త్రణకు వాడే మందులు దీర్ఘకాలిక దుష్పరిణామాలకు దారి తీసి ఇతర వ్యాధులను కలుగజేస్తాయి. కీళ్ల వ్యాధిగ్రస్తులకు సరైన పద్ధతిలో చికిత్స అందించడం ద్వారా వారిలో మధుమేహ వ్యాధి తాలుకా దుష్పరిణామాలు సైతం తగ్గించ వచ్చు. సహజంగా మధ్య వయసు దాటిన తరువాత మొదలయ్యే కీళ్ల నొప్పులు 55 నుంచి 60 ఏళ్ల వయసులో విపరీతమైన బాధను కలిగిస్తాయి. కారణం మోకాలు కీలు అరిగిపోవడమే. నడవాలన్నా, లేచి నిలబడాలన్నా, కూర్చోవాలన్నా మోకాళ్లలో భరించలేనంత నొప్పి కలుగుతుంది. వయసుతో నిమిత్తం లేకుండా వచ్చే కీళ్ల అరుగుదలకు అత్యుత్తమ వైద్యం కీలు మార్పిడి ఆపరేషన్.

డాక్టర్ మనోజ్‌కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్

శ్రీ రాఘవేంద్ర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

అరిగిన కీళ్లకు సర్జరీనే పరిష్కారం

అరిగిన కీళ్లకు మెరుగైన వైద్యం కేవలం జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ మాత్రమే. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ నిర్వహించే ముందు రోగి శారీరక, ఆరోగ్య పరిస్థితి, ఇతర ఆరోగ్య అంశాలను పరిగణలోకి తీసుకుంటాం. అందులో మొదటిది. షుగరు వ్యాధి. షుగరు వ్యాధిగ్రస్తుల్లో వ్యాధి నిరోధక శక్తి కొద్ది శాతం తక్కువగా ఉంటుంది. ఈ ఆపరేషన్‌లో ఇన్‌ఫెక్షన్ శాతం ఎక్కువ. కానీ అధునాతన మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్, స్పేస్ సూటు సిస్టం, ల్యామినార్ ఎయిర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్ కలిగి ఉన్నప్పుడు డయబెటిస్ రోగులకు సైతం ఆపరేషన్ చేయవచ్చు. బరువును నియంత్రించడం ద్వారా, వ్యాయామం ద్వారా, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా, ఒత్తిని తగ్గించడం ద్వారా డయాబెటిస్‌ను, తద్వారా తలెత్తే సమస్యలను కట్టడి చేయవచ్చు.

మెడనొప్పిని నిర్లక్ష్యం చెయ్యొద్దు

అంజన్ కుమార్, ఆర్థో అండ్ న్యూరోకేర్ వైద్యులు

ప్రజాశక్తి-హిందూపురం

ఇటీవలి కాలంలో ఎక్కువ మందిని ఇబ్బంది పెడుతున్న సమస్య మెడనొప్పి. ఇది ఎక్కువ కాలం అలాగే ఉంటే స్పాండిలైటిస్‌గా భావిస్తారు. మహిళలు, మగవారు అనే తేడా లేకుండా దీంతో బాధపడుతున్నవారు చాలా మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ, నగర జీవనం గడుపుతున్నవారు ఎక్కువగా దీని భారిన పడుతున్నారు. తీవ్రమైన మెడనొప్పికి కారణమయ్యే 'స్పాండిలైటిస్' లక్షణాలు, నిర్ధారణ, నివారణ గురించి ప్రముఖ ఆర్థోపెడిక్, న్యూరో వైద్యులు, హిందూపురం పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులో ఉన్న ఆర్థో అండ్ న్యూరో కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ అంజన్‌కుమార్ మాటల్లో.. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

తల భారాన్ని మోసేది మెడ. అంతేకాక శరీరంలోని రెండు ముఖ్య భాగాలైన మొండెం, తలను కలిపేది మెడే. మెదడు, ఇతర అవయవాల మధ్య సమాచార మార్పిడి చేసే నరాలు మెడ ద్వారా వెళతాయి. అందువల్ల మెడ కూడా శరీరం లోని ఒక ముఖ్య భాగమే. సాధారణంగా చాలామంది మెడ ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తుంటారు. పెరుగు తున్న పని ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం, గంటల తరబడి కూర్చుని పనిచేయడం వంటివి మెడ ఆరోగ్యాన్ని వెన్నుపూసల మధ్య సులువుగా కదిలేందుకు కార్టిలేజ్‌లో(మదులాస్థి) అనే మెత్తని ఎముక ఉంటుంది. వెన్నుపూస సులువుగా కదలడానికి ఈ కార్టిలేజ్ తోడ్పడుతుంది. ఈ ఎముక ఒక్కోసారి పెరిగి అస్టియోఫైట్స్ ఏర్పడ తాయి. ఇలా కార్టిలేజ్‌లో వచ్చే మార్పులతో తీవ్రమైన మెడనొప్పి వస్తుంది. ఇలాంటి భరించలేనంత మెడనొప్పిని వైద్య పరిభాషలో 'సర్వైకల్ స్పాండిలైటిస్' అని లాంబార్ స్పాండిలైటిస్, యాంకిలైజింగ్ స్పాండిలైటిస్, పాట్స్ డిసీజ్ వంటివి ముఖ్యమైనవి. వీటిలో మెడనొప్పికి కారణమయ్యేది సర్వైకల్ స్పాండిలైటిస్. ప్రారంభంలో కేవలం మెడ నొప్పే కదా అని నిర్లక్ష్యం చేయడంతోనే ఈ సమస్య తీవ్రమవుతోంది. అలా కాకుండా వ్యాధి తొలి దశలోనే చికిత్స తీసుకుంటే త్వరగా నయమవుతుంది.

లక్షణాలు...

- మెడ బిగుసుకుపోయినట్లుగా మారి నొప్పి ప్రారంభమవడం
- తల, మెడ దగ్గర ఎక్కువగా నొప్పి
- నొప్పి క్రమంగా భుజాలకు పాకడం
- మెడ వెనుక భాగంలో అరల కదలికలో ఎక్కువగా నొప్పి
- నొప్పితో పాటు మంట, మొద్దు బారినట్టు బిగుసుకుపోవడం
- ఛాతి నుంచి వీపు వరకు తిమ్మిర్లు
- చేతి భుజాల నుంచి కండరాలు బలహీనమై, వేళ్లలో స్పర్శ తగ్గిపోవడం
- నిద్రలేమి, మానసిక ఒత్తిడి.. తల కదల్చలేకపోవడం.
- తీవ్రమైన ఒత్తిడి.. చెవుల్లో శబ్దాలు వస్తున్నట్లు అనిపించడం
- తలనొప్పి, బిపి పెరుగడం
- స్పైనల్ కెనాల్ మూసుకుపోయినప్పుడు నడవలేకపోవడం, కాళ్లలో వణుకు
- అరుదుగా మూత్రవిసర్జనపై నియంత్రణ కోల్పోవడం
- కొన్ని సార్లు తల తిరగడం, వాంతులు కావడం, కళ్లు మసకబారడం
- నిర్లక్ష్యం చేస్తే కండరాలు, రక్తనాళాలపై తీవ్ర ప్రభావం

మాతా, శిశువులకు భరోసా...

"ఫారియా"

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులో ఉన్నా ఫారియా మెటర్నిటీ క్లినిక్‌లో మాతా, శిశువులకు అత్యాధునిక వైద్య పరికారాలతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు షర్మిళ బేగం, ఆఫ్తాబ్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈ క్లినిక్‌ను మహిళలు, పిల్లలకు అంకితం చేయబడిందన్నారు. ఫారియా ఆసుపత్రి ఒక దశాబ్దానికి పైగా అన్ని వయసుల మహిళలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణను అందిస్తోందన్నారు. వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ విభాగాలను ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పరిస్థితులు, సంక్లిష్ట అవసరాలను నిర్వహించడానికి సౌకర్యాలు కల్పించామన్నారు. వైద్యులతో పాటు అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది, ఇతర సహాయక సిబ్బంది తమ వద్ద ఉందన్నారు. అత్యాధునిక సాంకేతికతతో నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు ఉన్నాయన్నారు.

షర్మిళ బేగం, గైనకాలజిస్టు

నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్

ఇందులో తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న సవజాత శిశువులకు అత్యంత ప్రత్యేకమైన సంరక్షణ అందించబడు తుంది. నవజాత శిశువులు నెలలు నిండకుండా లేదా ఏదైనా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుంటే వారికి అలాంటి సంరక్షణ అవసరమవుతుంది. శిశువులో బాగా అభివృద్ధి చెందిన అవయవాలు, వ్యవస్థ కలిగి ఉండవు కాబట్టి వారికి అవసరమైన వైద్యం అందించేందుకు లెవెల్ 3 నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు ఉన్నాయన్నా రు. ప్రత్యేక సంరక్షణను అందించడానికి 24 గంటలూ అందుబాటులో ఉండి వైద్య సేవలను అందిస్తామన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందన్నారు.

డాక్టర్ ఆఫ్తాబ్ చిన్న పిల్లల వైద్య నిపుణులు

పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్

నియోనాటల్ పీరియడ్ దాటిన శిశువులు, పిల్లలు క్రిటికల్ కేర్ అవసరాలను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చూసుకుంటారు. నిరంతర పర్యవేక్షణ, అత్యంత జాగ్రత్తగా పిల్లలను చూసుకుంటారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలను కల్పించారు. అత్యాధునిక పరికారాలతో మాతా, శిశు సంరక్షణను అందించగల ఏకైక ఆసుపత్రి 'ఫారియా' అని వారు వెల్లడించారు. ఈ అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐమ్యాక్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్‌లో

ఎంఆర్‌ఐ, సిటీ , అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు

ఎండి డాక్టర్ రోహిణి కుమార్ బుల్లే

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, మెరుగైన సేవలందించడంలో భాగంగా ఎంఆర్‌ఐ, సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది "ఐమ్యాక్స్ డయాగ్నొస్టిక్స్" సెంటర్. డాక్టర్స్ డే స్పెషల్ సందర్భంగా ఆ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రోహిణి కుమార్ బుల్లే ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ.. తమ సెంటర్‌లో స్కాన్, ఎక్సరే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, సీటీ స్కాన్, ఎంఆర్‌ఐ వంటివి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో సిటీ, ఎంఆర్‌ఐ స్కాన్‌ల కోసం ప్రజలు అనంతపురం, బెంగళూరు నగరాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం తమ సెంటర్‌లోనే ఆయా పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. దీంతో రోగులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. 24 గంటలూ అందుబాటులో ఉండి అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న కాలంలో తమ డయాగ్నొస్టిక్స్‌ను మరింత విస్తరించడంతో పాటు కొత్త బ్రాంచిలను ప్రారంభిస్తామని తెలిపారు. కరోనా సమయంలో హెచ్‌ఆర్ సిటీ స్కాన్ సేవలను 40 శాతం తక్కువ ధరకు అందించామన్నారు. తమకు సహకరిస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్ రోహిణి కుమార్

"గర్భిణులకు ప్రత్యేకం"

జాగ్రత్తలు, వైద్య పరీక్షలు, ఆహారంపై ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ షర్మిళ బేగం సలహాలు

షర్మిళ బేగం, గైనకాలజిస్టు

ప్రజాశక్తి-హిందూపురం

గర్భం దాల్చగానే తల్లి ఆనందానికి అవధులుండవు. ఆ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తుంటారు. అయితే గర్భధారణ విషయంలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. పూర్వం ఇంట్లో పెద్దవారు ఉండేవారు కాబట్టి గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించేవారు. ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ చిన్న కుటుంబాలకే పరిమితమవుతున్నారు. ఇటువంటి సమయంలో ఇంట్లో పెద్దవారు, ముఖ్యంగా అమ్మమ్మలు, బామ్మలు ఉండే పరిస్థితి లేకపోవడంతో నేడు చాలా మందికి జాగ్రత్తలు తెలియవు. ముఖ్యంగా తొలిసారి గర్భం ధరించిన వారిలో చాలా సందేహాలు ఉంటాయి. డాక్టర్ దగ్గరకు ఎప్పుడు వెళ్లాలి.. ఎటువంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి.. ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే సందేహాలు వస్తుంటాయి. అందుకే గర్భధారణ విషయంలో ప్రతి మహిళ జాగ్రత్తలు తీసుకోవాలి. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులోని ఫారియా మెటర్నిటీ చిల్డ్రన్ ఆసుపత్రి వైద్యురాలు, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ షర్మిళ బేగం సమగ్రంగా వివరించారు.

గర్భం ధరించినట్లు తెలియగానే తొలి రోజు నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానికి నెలసరి రాకపోతే పది రోజులు దాటగానే డాక్టర్‌ను కలిసి చెకప్ చేయించుకుంటే గర్భం విషయంలో స్పష్టత వస్తుంది. మొదటి 3 నెలల్లోనే శిశువులో అవయవాలు ఏర్పడతాయి. గర్భం ధరించిన సమయంలో శరీరంలో మార్పులు జరుగుతుంటా యి. మూత్ర పరీక్ష ద్వారా గర్భం ధరించి నదీ లేనిదీ తెలుస్తుంది. కొన్ని సార్లు సరిగారాకపోవచ్చు. రక్త పరీక్ష సీరం బీటా హెచ్‌సిజి పరీక్ష ద్వారా లేదా అవసరం ఉంటే అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేస్తారు. స్కానింగ్ చేయడం వల్ల పిండం గర్భసంచిలోనే ఉందా లేదా బయట ఎక్కడైనా ఉందా అనే విషయం తెలుస్తుంది.

వైద్య పరీక్షలు అవసరం..

ప్రధానంగా శరీరంలో జరిగే జీవక్రియల ఆనవాళ్లన్నీ రక్తం, మూత్రంలో కనిపిస్తాయి. కాబట్టి సాధారణ రక్త, మూత్ర పరీక్షలు చేయించాలి. గర్భం దాల్చినట్లు తెలియగానే హిమోగ్లోబిన్ పరీక్ష చేయాలి. తరువాత 5, 8, 9 నెలల్లోనూ చేయించాలి. సాధారణంగా గర్భిణులకు హిమోగ్లోబిన్ 11 గ్రాములు ఉండాలి.

థైరాయిడ్ పరీక్షలు : బిడ్డ మెదడు ఎదుగుదలకు థైరాయిడ్ హార్మోన్ చాలా ముఖ్యం.. తొలి 12 వారాల్లో ఇది ఉత్పత్తి కాదు.. తల్లి నుంచే అందాలి కాబట్టి గర్భధారణ మొదలవగానే థైరాయిడ్ పరీక్ష చేయాలి. ఒకవేళ థైరాయిడ్ పరీక్షలో హార్మోన్ తక్కువగా ఉంటే అవసరమైన మందులు వాడాలి. ఇన్ఫెక్షన్ పరీక్షలు చేయించాలి. హెపటైటిస్–బి, హెచ్ఐవి, సుఖవ్యాధులు నిర్ధారించే పరీక్షలు తప్పనిసరి.

యాంటీబాడీ పరీక్షలు : కొన్నిసార్లు తల్లి రక్తంలో యాంటీబాడీలు, ఆటో యాంటీబాడీలు ఉండవచ్చు. ఇవి బిడ్డ ఎదుగుదలను దెబ్బతీసే అవకాశం ఉంది. కాబట్టి యాంటీబాడీ పరీక్షలు చేయించాలి. కాలేయ సామర్థ్యం, కొలెస్ట్రాల్ పరీక్షలతో పాటు మూత్రంలో ప్రొటీన్, గ్లూకోజ్, బిలిరుబిన్ తెలిపే పరీక్షలు చేయించాలి.

ప్రతి నెలా చెకప్ తప్పనిసరి..

గర్భం ధరించిన తర్వాత ఒకసారి వైద్యుడి చేత చూపించుకున్నాక స్కానింగ్ తీయించుకున్న తరువాత ఇక డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని అనుకోవద్దు. గర్భధారణకు ముందు, గర్భం ధరించిన తరువాత క్రమం తప్పకుండా ప్రతి నెలా డాక్టర్‌ను సంప్రదించి చెకప్ చేయించుకోవాలి. 7వ నెల వరకు ప్రతి నెలా ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉంది. ఆ తరువాత ప్రతి 15 రోజులకు ఒకసారి కాన్పు అయ్యే వరకు వైద్యులను సంప్రదించాలి. వీటితో పాటు ఎర్లీ టిఫా స్కానింగ్, లేట్ టిఫా స్కానింగ్, గ్రోత్ స్కానింగ్ కూడా చేయించుకుని ఎప్పటికపుడు జాగ్రత్తలు పాటించాలి.

ఆహారంలో జాగ్రత్తలు...

గర్భిణిగా ఉన్నపు డు తల్లి, బిడ్డ మెటబాలిజంకి, బిడ్డ ఎదుగుదలకు, ప్లెసెంటా ఫార్మ్ అవడానికి ఏమ్నియాటిక్ ఫ్లూయిడ్ పెరగడానికి మెటర్నల్ టిష్యూ అవడానికి పోషకాహారం ఎంతో అవసరం. 9 నెలల కాలంలో తల్లి 10 నుంచి 12 కిలోల బరువు పెరగానికి, బిడ్డ సుమారు 3 కిలోల బరువుతో పుట్టడానికి క్యాలరీలు, ప్రసవం సమయంలో కొన్ని కాంప్లికేషన్స్ న్యూట్రియెంట్స్ ఎక్కువగా కావాలి. ఈ పోషకాహార అవసరాలు తీరకపోతే గర్భం ధరించినపుడు, ప్రసవ సమయంలో కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. బిడ్డకు పాలిస్తున్నపుడు గర్భిణిగా ఉన్నప్పటి కంటే ఎక్కువగా న్యూట్రిషనల్ రిక్వైర్‌మెంట్ ఉంటాయి. బిడ్డ పుట్టిన 4 నెలల నుంచి ఆరు వారాల్లో పుట్టినప్పటి కంటే బరువు పెరుగుతారు. కాబట్ట ప్రెగ్నెన్సీ సమయంలో మంచి పోషకాహారం తీసుకోవాలి. గర్భిణులు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు సమయానికి విటమిన్, మినరల్ సప్లిమెంట్స్ తీసుకోవడం, రెగ్యులర్‌గా ఎక్సర్ సైజులు చేయడం తప్పనిసరి. తీసుకునే ఆహారంలో బ్రేక్‌ఫాస్ట్, మిడ్ మార్నింగ్ స్నాక్స్, లంచ్, ఈవెనింగ్ స్నాక్స్, డిన్నర్, రాత్రి నిద్రకు ముందు ఇలా ఆహారం బ్యాలెన్స్‌గా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా తాజా పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. ఆకు కూరలతో చేసిన కూరలు తీసుకోవడం వల్ల విటమిన్స్ లభిస్తాయి. పాలు, పాల పదార్థాలు తీసుకోవచ్చు. ఆకుకూరలు, పప్పులు, డ్రై ఫ్రూట్స్, నట్స్, సీడ్స్, ఎగ్ యోక్‌లో ఐరన్ లభిస్తుంది.

చివరగా సూచనలు...

రెగ్యులర్‌గా ఎక్సర్‌సైజ్ చేయాలి. ఫిజికల్ యాక్టివ్‌గా ఉండాలి. దీని వల్ల మీరు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఒత్తిడి కంట్రోల్ అవుతుంది. వాకింగ్ చేయవచ్చు. డాక్టర్ సూచించిన మేరకు హెల్త్ చెకప్స్ చేయించుకోవాలి. డాక్టర్‌ను సంప్రదించకుండా ఎటువంటి మందులు తీసుకోవద్దు.

అందరికీ అందుబాటులో "సాయికృష్ణ " కంటి ఆసుపత్రి

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు కృష్ణమోహన్

ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్, జర్నలిస్టు హెల్త్ స్కీం వర్తింపు

ప్రజాశక్తి-హిందూపురం

కంటి వైద్యం, కంటి శస్త్రచికిత్సల కోసం అత్యాధునిక వైద్య సౌకర్యాన్ని హిందూపురం పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డులో ఉన్నా సాయికృష్ణ నేత్రాలయ కంటి ఆసుపత్రి అందుబాటులోకి తెచ్చిందని ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో వైఎస్ఆర్ వైద్య సేవ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకం క్యాష్ లెస్ సౌకర్యం ఉందన్నారు. దీంతో పాటు పాత్రికేయులకు వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీంతో పాటు పలు ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు చెందిన ఇన్సూరెన్స్ కంపెనీల వారి ద్వారా ఇన్సూరెన్స్ బీమా కలిగిన వారికి కూడా వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో పని చేసే వారికి రీయింబర్సమెంట్ సౌకర్యం ఉందన్నారు. చలికాలంలో ఎక్కువగా కంటికి సంబంధించిన సమస్యలైన డ్రై నెస్, అలర్జీ, ఇతర కంటి వ్యాధులకు వైద్యం, శస్త్ర చికిత్సలను అందరికీ అందుబాటులోకి తెచ్చామన్నారు.

కంటిలో డ్రైనెస్ లక్షణాలు : కళ్లు మంటలు కావడం, దురదలు, ఫోరెన్ సెన్సేషన్, చూపు మసకబారడం, కంటిలో నీటి శాతం తగ్గుట, తదితర లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధి సోకినప్పుడు కళ్లను చల్లనీటితో తరచూ శుభ్రం చేసుకోవడం, కళ్లను తరచూ ఆర్పుతూ ఉండాలని, కంటికి సురక్షితమైన గాగూల్స్ వాడడంతో పాటు కళ్లకు విశ్రాంతి ఇవ్వాలని, లూబ్రికేటింగ్ కంటి చుక్కలు వేసుకోవాలని సూచించారు.

కంటిలో అలర్జీ లక్షణాలు : కళ్లు ఎర్రగా ఉండుట, నీరు కారుట, దురద, కనురెప్పలు వాపు వస్తాయన్నారు. ఈ వ్యాధి సోకినప్పుడు కళ్లను నలపరాదని, కంటికి సంబంధించిన కూలింగ్ అద్దాలు వాడాలని, కాంటాక్ట్ లెన్స్ వాడేవారు అలర్జీ ఉన్నప్పుడు వాడకూడదని, వెంటనే డాక్టర్‌ను సంప్రదించి సంబంధించిన చికిత్స తీసుకోవాలని సూచించారు. ఐదేళ్లుగా చక్కెర వ్యాధి ఉన్న వారు ఏడాదికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవా లని, పదేళ్లుగా చక్కెర వ్యాధి ఉన్న వారు 6 నెలలకోసారి, పదేళ్ల పైబడి చక్కెర వ్యాధి ఉన్న వారు 3 నెలలకోసారి కంటిరెటీనా స్క్రీనింగ్ చేయించుకోవడం సురక్షితమన్నారు. 40 సంవత్సరాలుపై బడిన వారు గ్లకోమా (నీటి కాసులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు) ప్రతి ఏటా చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా బిపి, థైరాయిడ్, కార్డియాక్, ఆస్తమా, 40 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి సంవత్సరం కంటి రెటీనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

"సాయికృష్ణ" ఆసుపత్రి ప్రత్యేకతలు

కంటి శుక్లాల ఆపరేషన్లు, కుట్లు, ఇంజక్షన్, నొప్పి లేకుండా చుక్కల మందు ద్వారానే 1 ఎంఎం అతి చిన్నగాటుతో కంటి శుక్లాల ఆపరేషన్‌ను అధునాతన పద్ధతి అయిన టాప్సినల్ ఫేకో(లేజర్) ద్వారా చేస్తారు. ఎంఐసిఎస్ మైక్రో ఇన్సెస క్యాటరాక్ట్ సర్జరీలు చేయనున్నట్లు తెలిపారు. టాపికన్ 3డీ ఓసిటి మిషన్ ద్వారా అన్ని రకాలైన రెటీనా, గ్లకోమా, స్క్రీనింగ్ నిర్ధారణ, కార్నియాకు సంబంధించిన సమస్యలను స్కానింగ్ చేస్తామన్నారు. ఈ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వ రీయింబర్సమెంట్, అన్ని ప్రయివేట్ ఇన్సూరెన్సు కంపెనీల వారికి చికిత్సలు చేస్తారు. ఆసుపత్రి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్యు నిపుణులు కృష్ణమోహన్ కోరారు.

జాగ్రత్తలు పాటిస్తే కంటిజబ్బులు దూరం

డాక్టర్ నరసింహులు

డాక్టర్ నరసింహులు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మనిషికి చూపు ఎంతో ప్రధానమైనది. అందుకే కళ్లను ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. కంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటే కళ్ల సమస్యలు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. మారుతున్న ఆహార పద్ధతుల ద్వారా ఇటీవల కాలంలో చిన్న వయస్సుల వారే కళ్ల జబ్బులకు గురవుతున్నారు. ఈ సమస్యను ఆదిలోనే గుర్తించి తగిన వైద్యసలహాలు తీసుకుంటే కళ్లను పదిలంగా కాపాడుకోవచ్చు. కళ్లకు సంబంధించి తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, చిట్కాలను ధర్మవరానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ నరసింహులు ప్రజాశక్తికి వివరించారు.

చక్కని చూపునకు... జాగ్రత్తలు..

1.పురిటి బిడ్డకు కళ్ల ఎర్రబడి, పిసికడుతూ ఉంటే వెంటనే డాక్టర్‌కు చూపించి మందులు వాడాలి.
2.చిన్న బిడ్డలకు కంటిలో నీరు కారుతుంటే ప్రారంభ దశలోనే దానిని గుర్తించాలి.
3.పిల్లలకు రెప్పవాలుట, మెల్లకన్ను, కంటిలో పువ్వు ఉంటే అదృష్టం అనే భ్రమను వీడాలి. వాటిని సరి చేస్తే కళ్లకు వికారం పోవడంతో పాటు చక్కని చూపు వస్తుంది.
4.చిన్న పిల్లలకు విటమన్ ఎ పుష్కలంగా ఉన్న ఆకుకూరలు, పండు ముఖ్యంగా చౌకగా దొరికే బొప్పాయి (పరంకాయి)
5.పిల్లలకు తొమ్మిదవ నెలలో తట్టు టీకాతో పాటు విటమిన్ 'ఎ' ద్రవం ఇప్పించాలి. మూడు సంవత్సరాల్లోపు ఆరు నెలల వ్యవధిలో ఐదు మోతాదులు ఇవ్వాలి.
6.స్కూలు పిల్లలు పుస్తకాన్ని దగ్గరగా పెట్టుకుని చదువుతున్నా, బోర్డుమీద అక్షరాలు కనిపించకపోయినా, టివి దగ్గరగా కూర్చొని చూస్తున్నా కంటి డాక్టరు సలహాతో అద్దాలు వాడాలి.
7.కంటిలో నలుసు పడితే డాక్టర్‌ను సంప్రదించాలి. నాటు వైద్యము చేయిస్తే చూపుపోయే ప్రమాదముంది.
8.కళ్లలో నాటు మందులు గాని, ఆకు పసరులుగాని వేయకూడదు.
9.కంటికి దెబ్బ తగిలే అశ్రద్ధ చేయకుండా కంటి డాక్టరును సంప్రదించాలి. దసరాలో బాణాలు వేసుకోవడం, హోళీ రంగులు చల్లకోవడం, దీపావళిలో బాణసంచా కాల్చడంలోనూ కంటికి దెబ్బ తగులకుండా చూసుకోవాలి.
10.అతిగా సారాయి తాగితే, ముఖ్యంగా కల్తీ సారాయి తాగితే కంటిచూపు. పోతుంది. ఎక్కువగా పొగాకు వాడే వారికి బీడి, చుట్ట, సిగరెట్ ఉపయోగించేవారికి చూపు మందగించే అవకాశం ఉంది.

టిబి వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు..

ఊపిరితిత్తుల వైద్యనిపుణులు తేజ్ స్వరూప్

ప్రజాశక్తి-హిందూపురం

అత్యంత ప్రమాదకర వ్యాధుల్లో ఒకటైన క్షయ వ్యాధి (టి.బి) పురుషుల కన్నా మహిళల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. ప్రపంచంలోనే పెద్దసంఖ్యలో టిబి, ఎండిఆర్ టిబి రోగులకు భారత్ నిలయంగా మారింది. ఈ వ్యాధి అన్నివర్గాల వారికీ వచ్చే అవకాశమున్నా ముఖ్యంగా మహిళల మెడపై కత్తిలా మారుతోంది. పేదరికం, పౌష్టికాహారలోపం క్షయ వ్యాధితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్నప్పటికీ, ముఖ్యంగా తీవ్రస్థాయిలో ఉన్న సామాజిక అసమానతలు కూడా ఈ వ్యాధికి కారణమవుతున్నాయి. టిబి వ్యాధి బాధిత మహిళలకు కుటుంబ మద్దతు, మానసిక స్వస్థత కరవవుతోంది. ఈ వ్యాధి ఎలా సోకుతుంది.. లక్షణాలు.. ఎలాంటి చికిత్సలు పొందాలి.. అనే అంశాలపై హిందూపురం పట్టణంలోని ఆర్‌టిజిటి రోడ్డులో ఉన్న అగస్త్య ఊపిరితిత్తుల ఆసుపత్రి ఊపిరితిత్తుల వైద్య నిపుణులు తేజ్ స్వరూప్ మాటల్లో...

ప్రపంచంలో భారతదేశంలోనే టిబి, ఎండిఆర్ టిబి రోగులు అధికసంఖ్యలో ఉన్నారన్న నమ్మలేని నిజాలను ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు చెబుతున్నాయన్నారు. గతంలో ప్రతి మూడు నిమిషాలకు ఇద్దరు టిబి రోగులు మరణించగా, ప్రస్తుతం ప్రతి రెండు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారు. మరోవైపు లక్ష జనాభాకు కొత్త టిబి కేసుల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు నిపుణులు గుర్తించారన్నారు. క్షయ రోగుల్లో అధిక సంఖ్యలో మహిళలే ఉన్నారన్న వాస్తవాన్ని తీవ్రంగా పరిగణించి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రత్యేకించి తక్కువ రోగ నిరోధక శక్తి ఉండే స్త్రీలు క్షయవ్యాధి బారినపడితే ప్రమాదకరమన్నారు. 15 నుంచి 49 ఏళ్ల మహిళల్లో రక్తహీనత అధిక మొత్తంలో ఉంటుందన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 36 శాతం స్త్రీలు చాలాకాలంగా పౌష్టికాహారం లోపంతో బాధపడుతుండగా, 55 శాతం మంది రక్తహీనతకు గురవుతున్నారు. ముఖ్యంగా వివాహిత మహిళల్లో సగానికిపైగా రక్తహీనతతో బాధపడుతుండగా, మూడింట ఒక వంతు పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నట్లు సర్వే చెబుతోందన్నారు.

ఎలా వస్తుంది..

మనిషి ఆరోగ్యాన్ని శరవేగంగా హరించే వ్యాధి కావడంతో దీన్ని 'క్షయవ్యాధి' అంటారు. ఇది మైకోబ్యాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ (ఎం.టి.బి) అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే అంటు వ్యాధి అన్నారు. ఈ క్షయ క్రిములు ఊపిరితిత్తుల్లో ప్రవేశించి శ్వాసకోశ క్షయవ్యాధిని కలిగిస్తాయన్నారు. శ్వాస కోశ క్షయ చాలా తీవ్రమైన అంటువ్యాధి అన్నారు. దీంతో బాధపడే వారే ఎక్కువ మంది ఉంటారన్నారు.

అయితే శరీరంలోని ఇతర గాలికి కూడా క్షయ వ్యాధి వచ్చే అవకాశాలున్నాయన్నారు. శ్వాసకోశంతో సంబంధం లేని ఉదరకోశం, ఎముకలు, కీళ్లు, లింపు గ్రంథులు, మెదడు పొరలు, మూత్రపిండాలు, గర్భకోశం, గర్భాశయం వంటి వాటికి కూడా అప్పుడప్పుడూ క్షయ వ్యాధి సోకుతుందన్నారు.

వ్యాప్తి ఇలా...

క్షయ వ్యాధి స్త్రీ, పురుషులకు ఏ వయసులో నైనా, ఎవరికైనా సోకవచ్చు. జనాభాలో 40 శాతం మందికి పెద్ద వయసు వచ్చే సరికి క్షయ వ్యాధి సోకుతుంది. అయితే వీరిలోని రోగ నిరోధక శక్తి వల్ల అది వ్యాధిగా మారదు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించని వారికి వేగంగా ఈ వ్యాధి సోకుతుంది. క్షయ క్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయన్నారు. వ్యాధితో బాధపడేవారు దగ్గినపుడు, తుమ్మినప్పుడు, చీదినపుడు, మాట్లాడినప్పుడు, ఉమ్మినప్పుడు వ్యాధి కారక సూక్ష్మజీవులు ఆరోగ్యవంతులకు గాలి ద్వారా సోకుతాయి. దగ్గినపుడు, రోగి ఊపిరితిత్తుల నుండి వచ్చే కఫం ద్వారా ఈ బాక్టీరియా గాలిలో చేరి, దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చే గాలితోపాటు వారి ఊపిరితిత్తుల లోనికి ప్రవేశించి జబ్బుకి పునాది వేస్తుందన్నారు. క్షయవ్యాధి సోకిన వ్యక్తి తగిన చికిత్స తీసుకోకపోతే రోగి ద్వారా సగటున ఏడాదిలో 10 నుంచి 15 మందికి ఇది సోకుతుంది.

లక్షణాలు

రోగిలో క్షయ వ్యాధి లక్షణాలు స్పష్టంగా కన్పిస్తాయి. మూడు వారాలకి పైగా తీవ్రమైన దగ్గు ఉండటంతోఆపటు కఫం పడుతుందన్నారు. కొన్నిసార్లు వ్యాధి బాగా ముదిరిపోతే దగ్గు కఫంతో పాటు రక్తం పడుతుందన్నారు. సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం వస్తుందన్నారు. బరువు బాగా తగ్గిపోతారన్నారు. ఆకలి కూడా ఆహారంపై అయిష్టత పెరుగుతుందన్నారు. హెచ్‌ఐవి ఉన్నవారికి అతి వేగంగా ఈ వ్యాధి సోకుతుందన్నారు.

నిర్ధారణ..

కఫం (కళ్లె) పరీక్ష, రక్త పరీక్షలు, మూత్ర పరీక్ష, ఛాతీని ఎక్స్ రే తీయడం వంటి పరీక్షల ద్వారా

మహిళలు జాగ్రత్తగా ఉండాలి

ఊపిరితిత్తులు ఎంతవరకు ఈ వ్యాధికి గురయ్యాయో పరిశీలిస్తారు. వాటి వల్ల కూడా సక్రమంగా వ్యాధి నిర్ధారణ కాకపోతే అత్యాధునిక ఎక్స్ పర్ట్ ఎంటీబీ/ఆర్ ఐఎఫ్ తదితర పరీక్షలు చేసి నిర్ధారిస్తారు.

చికిత్స..

శరీరంలో క్షయ వ్యాధి ఏభాగంలో ఉన్నా.. చికిత్సా విధానం మాత్రం ఒకటే. రిఫాంపిసిన్, ఐసోనెక్స్, ఇతాంబ్యుటాల్ వంటి మందులతో వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. ఈ వ్యాధికి కనీసం ఆరు నెలలు క్రమం తప్పకుండా వైద్య సలహాపై మందులు వాడాలి. మందులు వాడటం మొదలుపెట్టిన నెల రోజుల్లో రోగికి చాలా వరకూ ఉపశమనం కలుగుతుంది. కానీ క్షయ క్రిములు నాశనం కా వు. అందువల్ల ఆరు నుంచి తొమ్మిది నెలల పాటు తప్పని సరిగా మందులు వాడాలి. చికిత్స మొదలుపెట్టిన నెలరోజు లకే ఈ వ్యాధి తగ్గిపోయిందని చాలా మంది మందులు వాడ టం మానేస్తుంటారు. ఇటువంటి వారికి వ్యాధి తిరిగి ఆరంభ మవుతుంది. క్షయ వ్యాధి సోకిందని తెలియగానే 'డాట్స్' చికిత్స తీసుకోవాలి. డాట్ ప్రొవైడర్ స్వయంగా మందులు రోగితో మింగిస్తారు. పిల్లలకు ఈ వ్యాధి నివారించడానికి ఉంది. పిల్లలకు వేగంగా ఈ టీకా ఇప్పించాలి.

నివారణ...

క్షయ రోగులు తమకు తాము వ్యాధిని తగ్గించుకోవడానికి, ఇతరులకు సంక్రమించకుండా చూడడా నికి తగిన నివారణ చర్యలు తీసుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డంగా పెట్టుకోవాలి. దగ్గినపుడు వచ్చే కఫం ఒక పాత్రలోనికి పట్టి కాల్చివేయాలి. ఎక్కడ పడితే అక్కడ ఉమ్మకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతతోపాటు ఇళ్లలో గాలి, వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలి. మంచి పోషకాహారం తీసుకుని వ్యాధి నిరోధకశక్తిని పెంచుకోవాలి.

గర్భాశయ క్షయతో సంతానలేమి..

సంతానలేమి సమస్యతో బాధపడే మహిళల్లో చాలా మందికి గర్భాశయానికి సోకిన క్షయ వ్యాధి కారణమ వుతుండడం ఆందోళన కల్గించే అంశం. సాధారణంగా క్షయ వ్యాధి శరీరంలోని ప్రధాన భాగాలైన ఊపిరితిత్తులపై అధిక ప్రభావాన్ని చూపిస్తుంది. కొన్నిసార్లు ఈ బ్యాక్టీరియా రక్తం ద్వారా ఇతర అవయవాలకు, పునరుత్పత్తి అవయవాల వర కు ప్రయాణిస్తుంది. దీంతో ఫెలోపియన్ నాళాలు, గర్భాశ యం, గర్భాశయ పొరలకు ఇన్ఫెక్షన్ ఏర్పడుతోంది. జననా గాలు, ఈ బ్యాక్టీరియా గుప్త భాగాల్లో ఎక్కువగా ఉంటుంది. ఇలా దీని ఉనికి కొన్నిసార్లు 20 సంవత్సరాలు గడిచాక

కూడా ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించకపోవచ్చు.

గర్భాశయక్షయ లక్షణాలు..

అప్రక్రమ రుతుస్రావం, కటి వలయంలో నొప్పి మొదలైనవి దీని ముఖ్య లక్షణాలు. కొన్నిసార్లు నిరంతరంగా రక్తంతో కూడిన లేదా దుర్గంధమైన వాసనతో రక్తం లేకుండా ఉన్న స్రావాలు వెలువడతాయి. ఈ వ్యాధికి గురైన అనేకమంది మహిళలు లైంగిక చర్య తరువాత రక్తస్రావం జరుగుతున్న అనుభవాన్ని పొందుతారు.

గర్భ విచ్ఛిత్తికి కారణం..

గర్భాశయంలో క్షయవ్యాధి ఇన్ఫెక్షన్ వల్ల పది మంది మహిళలలో ఇద్దరు సంతానలేమి సమస్యకు గురవుతున్నారు. తీవ్రమైన సందర్భాల్లో గర్భాశయంలోని పొర సన్నగా మారి, పిండం ప్రవేశం భరించలేకపోతుంది. ఫలితంగా గర్భస్రావం జరుగుతుంది.

తొలి దశలోనే గుర్తిస్తే..

సాధారణంగా గర్భాశయ క్షయని 15 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలలో గుర్తించాలి. ఇది మహిళలు ఆరోగ్యకరమైన గర్భం కోసం ఎదురుచూసే సరైన సమయం. మొదట్లోనే ఈ వ్యాధిని గుర్తించి, సమయానికి సరైన ప్రామాణిక చికిత్సను అందించినట్లయితే సమస్యని పరిష్కరించవచ్చు. రోగి 6 నుండి 9 నెల వరకు మందులు పూర్తిగా వాడితే గర్భధారణ అవకాశాలు పెరుగుతాయి. ఒకసారి ఒక మహిళ గర్భం ధరించగానే ఆరోగ్యకరమైన పిండం, అవయవాల సరైన అభివృద్ధిని నిర్ధారించుకోవడానికి క్రమం తప్పకుండా డాక్టర్‌ను సంప్రదిస్తుండాలి. చాలా సార్లు గర్భస్రావాలు జరిగిన కొంతమంది మహిళలకు ప్రత్యేకంగా మొదటి మూడు నెల్లలో పిండం గర్భాశయంలోని పొరలో సరైన విధంగా అంటిపెట్టుకొనేంత వరకు శారీరక కార్యకలాపాలను తక్కువగా లేదా అసలు చేయకూడదని సూచిస్తారు. గర్భాశయ క్షయవ్యాధి చికిత్స అనంతరం ఆరోగ్యకరమైన గర్భం కోసం మందులు వాడుతూ డాక్టర్ సలహాలను చాలా కఠినంగా పాటించాలి.

జాగ్రత్తే పిల్లలకు శ్రీరామరక్ష

ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డా॥ఎం.సుధాకర్‌రావు

రోగ నిరోధక శక్తిని పెంచాలి - సరైన ఆహారంతో రోగాలు దూరం

ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డా॥ఎం.సుధాకర్‌రావు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

చిన్న పిల్లలు త్వరగా అనారోగ్యం పాలవుతుంటారు. వారిలో రోగ నిరోధక శక్తి తక్కువ ఉండడం వల్ల జబ్బులకు గురవుతుంటారు. ఇలాంటి సమయంలో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. వివిధ కాలాల్లో వారికి వచ్చే జబ్బుల గురించి ముందుగానే తెలుసుకుని అవి దరి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. జబ్బుకు గురికాక ముందే జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో ఎక్కువగా పిల్లలు అనారోగ్యానికి గురవుతుంటారు. చిన్నపిల్లల కోమలమైన శరీరం అత్యధిక వేడిని చల్లదనాన్ని తట్టుకోలేదు. చలి తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రతలు తగ్గి తరచూ దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు తలెత్తుతాయి. పైగా చిన్న పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కావున తొందరగా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. పిల్లల శరీరాన్ని చలి తీవ్రత నుంచి రక్షించడానికి శరీర ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడానికి నాణ్యమైన కొబ్బరినూనె లేదా బాదం నూనెతో సున్నితంగా బాడీ మొత్తం మసాజ్ చేయాలి. చలికాలంలో గోరువెచ్చని నీళ్లతో తొందరగా స్నానం చేయించి స్నానం తర్వాత టవల్‌తో తుడిచి వెచ్చదనం ఇచ్చే బట్టలు తొడగాలి. రాత్రి సమయాల్లో చిన్నారి శరీరం మొత్తం కప్పి ఉంచే డ్రెస్ ఎంచుకోవాలి. మెత్తని ఫ్యాబ్రిక్‌తో ఉండేవి వాడాలి. ఉదయం పూట గోరువెచ్చని ఎండలో కాసేపు ఉంచడం మంచిది. చలి అంతగా లేని సమయంలో బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించాలి. తద్వారా ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని పసికందుకు వస్తుంది. పసిపిల్లలకు తప్పనిసరిగా అన్ని రకాల వ్యాక్సిన్లను వేయించినప్పుడే పిల్లలు అన్ని రకాల బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందగలరు. పిల్లల్లో మధుమేహం, ఊబకాయం సమస్య కూడా ఎక్కువగా ఉంటోంది. వీటికి సంబంధించి కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లల ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉంది.

అరుణ్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్యసేవలు

చిన్నపిల్లలకు అత్యాధునిక వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశంతో ధర్మవరం పట్టణంలో అరుణ్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేశామని ధర్మవరం అరుణ్ హాస్పిటల్ వైద్యుడు ఎం.సుధాకర్‌రావు తెలిపారు. పురిటి బిడ్డ నుంచి అన్ని వయస్సుల చిన్న పిల్లలకు ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య చికిత్సలు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామని చెప్పారు. గతంలో చిన్న పిల్లల వైద్యం కోసం ధర్మవరం ప్రాంతం ప్రజలు హైదరాబాద్, బెంగుళూరు లాంటి నగరాలకు వెళ్లే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా ధర్మవరంలోనే అత్యాధునిక సదుపాయాలతో అరుణ్ హాస్పిటల్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు.

అరుణ్ ఆసుపత్రి

పళ్లను కాపాడుకుందాం..!

ప్రముఖ దంత వైద్య నిపుణుడు రాఘవేంద్ర

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మనం అందంగా కన్పించాలన్నా, ఆహారం బాగా తినాలన్నా పళ్లు ఎంతో అవసరం. అంతటి ప్రాముఖ్యత కలిగిన పళ్ల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పళ్లే కదాని నిర్లక్ష్యం చేసే వారికి భవిష్యత్తులో నష్టం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పళ్ల సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ధర్మవరం పట్టణానికి చెందిన రాఘవేంద్ర మల్టీ స్పెషాల్టీ దంతవైద్యశాల అధినేత దంత వైద్య నిపుణుడు డాక్టర్ రాఘవేంద్ర పలు సూచనలు సలహాలు అందించారు.

పళ్లవరుస సరిగాలేని వారిలో ఒకింత ఆత్మనూన్యతా భావం ఉంటుంది. ఇలాంటి వారికి కోసం దంత వైద్య సేవలో ఆధునికి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. పళ్ల వరస సక్రమంగాలేని వాటిని ఒక క్రమపద్ధతిలో అందంగా తీర్చిదిద్దడమే ఇందులో ఒక భాగమే. ఫ్లోరోసిస్ కాఫీ, టీలు ఎక్కువగా తాగడంవల్ల, పొగ తాగే అలవాటు ఎక్కువగా ఉండటంవల్ల, పళ్ల రంగు మారుతుంది. రంగు మారిన పళ్లు తిరిగి సాధారణ రంగు రావడానికి 'బ్లీచింగ్ చికిత్స ' చేయాల్సి ఉంటుంది. ఈ చికిత్స ద్వారా పళ్లు తిరిగి సాధారణ పళ్లరంగుకు మారే అవకాశం ఉంటుంది. కాంపోజిట్ మెటీరియల్ ఉపయోగించి, పళ్ల మధ్య సందులు కనిపించకుండాల చికిత్స చేసుకోవచ్చు. రూట్‌కెనాల్ ద్వారా ఎగుడు దిగుడు పళ్లను సరి చేసుకోవచ్చు. మెరిసే తెల్లటి పళ్లకోసం రకరకాల పేస్టులు, చికిత్సలు వస్తున్నాయి. అయితే ఖరీదైనా పద్ధతులకు భిన్నంగా పళ్లను ముత్యాల్లా తెల్లగా ఉంచుకునేందుకు కొన్ని చర్యలు చేపడితే సరిపోతుంది. కాఫీ,సోడాలు, కొన్ని సార్లు మౌత్ వాష్ కూడా పళ్లపై పసుపచ్చని మరక ఏర్పడేలా చేస్తాయి. అందుకని వీటికి దూరంగా ఉండాలి. రోజూ రెండుసార్లు. బ్రష్‌చేసు కోవాలి. బ్రష్ చేయడం వల్ల పంటికి అంటుకుని ఉన్నగార, సూక్ష్మజీవులు, పళ్ల మధ్య ఇరుకున్న ఆహార పదార్థాలు తొలగిపోతాయి. పీచు పదార్థాలు పళ్లను సహజంగా శుభ్రం చేస్తాయి అందుకోసం అలాంటి పదార్థాలు తినటం మంచిది. సిట్రస్ పండ్లు పళ్లపై ఏర్పడ్డ మరకను సహజంగా తొలగిస్తాయి. అంతేకాక మరింత లాలాజం ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. పళ్లను తెల్లగా మార్చడమేగాక, శుభ్రం కూడా చేస్తాయి. విటమిన్- సి ఆధికంగా ఉండే స్ట్రాబెర్రీలు, కివీ పండ్లు చిగుళ్లను పటిష్టం చేస్తాయి. ఆపిల్, బేరి పండ్లలో అధికంగా నీళు ఉంటాయి కాబట్టి, ఇవి లాలాజలాన్ని ఉత్తేజితం చేస్తాయి. చాలా మంది ప్లాసింగ్ అనే భావనపట్ల ఆందోళన వ్యక్తం చేస్తారు. ఓపికగా, జాగ్రత్తగా ప్లాసింగ్ చేసుకోడం వల్లపళ్ల ఆరోగ్యం బాగుంటుంది. పళ్లపైపచ్చటి మరకలనూ నివారిస్తుంది.

దంత వైద్యానికి సంబంధించి అన్ని రకాల చికిత్సలను ధర్మవరం ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో పట్టణంలో రాఘవేంద్ర మల్టీ స్పెషాల్టీ దంత వైద్యశాలను మంజులాడ్జి వద్ద ఏర్పాటు చేసినట్లు డాక్టర్ రాఘవేంద్ర తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల పళ్లకు సంబంధించిన వైద్య చికిత్సలను అత్యాధునికి పద్ధతుల్లో అందిస్తున్నామని చెప్పారు.



కార్డియాలజిస్ట్ డాక్టర్ నరేంద్రకుమార్ జక్కా

హృదయాన్ని పదిలం చేసుకుందాం

ఏ వయస్సు వారికైనా గుండెపోటు రావొచ్చు.. రోజూ వ్యాయామం చేయాలి కార్డియాలజిస్ట్ డాక్టర్ నరేంద్రకుమార్ జక్కా



ప్రజాశక్తి-హిందూపురం

శరీరంలో గుండె గుప్పెడంత భాగమే. అయితే శరీరాన్ని జీవంతో స్పందించేలా చేస్తుంది. ఎవరికైనా గుండె ఎంతో కీలకమైన అవయవం గుండె అనారోగ్యానికి గురైతే అది తీవ్రమైన ఆనారోగ్య సమస్యే. గుండెపోటుకు సకాలంలో వైద్యం అందకపోతే బతకడం కొంచెం కూడా కష్టమే. కావున గుండెని ఆనారోగ్యానికి గురిచేసే లక్షణాలను ముందుగానే గమనించి, నియంత్రించగలిగితే గుండెపోటు సమస్యని అధిగమించవచ్చని ఆధునిక వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. గుండెపోటుకు దారితీసే కారణాలు.. గుండెపోటు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించే చికిత్సల గురించి ప్రముఖ జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ నరేంద్రకుమార్ జక్కా ప్రజాశక్తికి వివరించారు...

ప్రస్తుత సమాజంలో చాలామంది జేబులు నింపుకోవడంలో చూపించే తాపత్రయంలో ఆ జేబు వెనుక శరీరంలో ఉన్న గుండె గురించి పట్టించుకునే స్థితిలో లేరు. శరీరానికి మొత్తం ఆయువుపట్టు గుండె. ఇది ఆగితే ఎవరైనా చనిపోయినట్లే. మనిషి గుండె కొట్టుకోవాల్సిన వేగం నిమిషానికి 72 సార్లు. అయినప్పటికీ అది ఆ వ్యక్తి చేస్తున్న పనిని బట్టి.. ఉన్న పరిస్థితిని బట్టి నిమిషానికి 60 నుంచి 100 సార్లు కొట్టుకుంటుంది. కాబట్టి గుండె స్పందనలు నిమిషానికి 90-100 మధ్యన ఉండడం సహజమే. కానీ గుండె వేగం నిమిషానికి 100 కంటే ఎక్కువగా ఉంటే కాస్త సందేహించాల్సిందే. ఈ పరిస్థితిని వైద్య పరిభాషలో 'టాకి కార్డియా' అని, అది 60 సార్లు కంటే తక్కువగా ఉంటే దాన్ని 'బ్రాడీకార్డియా' అని అంటారు. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉదాహరణకు మెట్లని వేగంగా ఎక్కుతున్నప్పుడు, వేగంగా పరుగెత్తుతున్నప్పుడు వంటి సమయాల్లో గుండె స్పందన పెరిగితే దాన్ని సహజంగానే పరిగణించాలి. తీవ్రమైన ఆందోళనకు గురైనప్పుడు కూడా గుండె వేగం నిమిషానికి 100 దాటుతుంది. అయితే ఇది సహజంగా కాకుండా అసహజమైన స్థాయిలో ఉంటే గుండెకు ఆనారోగ్యం వచ్చినట్లేనని, ఇది గుండెపోటుకు దారితీయగలదని గ్రహించి వైద్యులను సంప్రదించాలి.

ఎవరికైనా తేడా ఉండదు..

ఒకప్పుడు 60 ఏళ్ల వయసు దాటితే గుండెపోటు వస్తుందనుకునేవారు. కానీ ఇది వయసులోనైనా రావచ్చు. ముఖ్యంగా మధ్య వయస్కులు ఎక్కువ మంది దీని బారిన పడుతున్నారు. గుండెజబ్బుకు ఆడ, మగ తేడాలు కూడా లేవు. ఇప్పటి వరకూ మగవారి కంటే ఆడవారికి గుండెపోటు ప్రమాదం తక్కువని ప్రచారంలో ఉంది. గుండెపోటుకు గురయ్యే వారిలో చెయ్యి లాగేయడం, ఊపిరి అందకపోవడం, చెమట పట్టడం, వికారంగా ఉండడం వంటి లక్షణాలు. స్త్రీ, పురుషులిద్దరిలోనూ కనపడతాయి. పైగా, మహిళల్లో సాధారణంగా అందరిలో కనపడే గుండెపోటు లక్షణాలతోపాటు, గొంతు, దవడ, మెడలోనూ ఆసౌకర్యం కలుగుతుంది. తమకు గుండెపోటు వచ్చే అవకాశం తక్కువని భావించడం వల్ల మహిళలు ఆ జబ్బుకు చికిత్స తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తారు. దాంతో ప్రమాదం మరింత పెరుగుతుంది.

లక్షణాలు..

– రొమ్ము ఎముక వెనుకగానీ, ఛాతీ ముందుభాగంలోగానీ, ఎడమవైపు ఎక్కువగా, కొన్నిసార్లు అంతటాగానీ నొప్పి ఉంటుంది.

– ఈ నొప్పి దవడ వైపు సాధారణంగా ఎడమ చేతి కిందికి లేదా కుడి చేతికి, చేతి వేళ్లకు పాడుతుంది. గొంతులోకి, వీపు పైభాగానికి, భుజాల మధ్య ప్రాంతానికి, పొత్తి కడుపు పైభాగానికి కూడా వ్యాపిస్తుంది.

– గుండె నొప్పి ఛాతీలో బరువుగా, మంటగా, ఛాతీని గట్టిగా వత్తుతున్నట్లు లేదా పట్టి పిండుతున్నట్లు అనిపిస్తుంది.

– గుండె నొప్పిని ఒక వేలుతో చూపించడానికి అవకాశం లేదు. ఇది సాధారణంగా ఐదు పది నిముషాలు మాత్రమే ఉంటుంది. వ్యవధిలోనే వైద్య చికిత్స అందాలి.

కారణాలు..

మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మానసిక ఒత్తిడి గుండెజబ్బులకు కారణమవుతున్నాయి. గుండె నాళాలు, గోడలు మందంగా మారి గుండెపోటుకు దారి తీస్తుంది. గుండెపోటు వచ్చిన వ్యక్తుల్లో గుండె రక్తప్రసరణ సాధారణ స్థాయి కంటే తక్కువగా ఉంటుంది. మద్యపానం, ఇతర వ్యసనాలు కూడా గుండెపోటుకు కారణమౌతున్నాయి. 40 సంవత్సరాలు పైబడిన, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు ఉన్నవారు, సిగరెట్లు తాగే అలవాటు ఉన్న వారు, మాంసాహారం ఎక్కువగా తినేవారు, వంశంలో గుండెపోటు చరిత్ర ఉన్నవారు, శారీరక శ్రమ ఏమాత్రం చేయని వారు, వృత్తి రీత్యా ఆర్థిక, కుటుంబ పరిస్థితుల వల్లగానీ, మానసిక ఒత్తిడికి లోనవుతున్నవారు తమకు చాతీలో వచ్చే నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. వీరందరిలో ఛాతీనొప్పి వచ్చినప్పుడు అది గుండెపోటు వల్ల మాత్రమే కానవసరం లేదు. కానీ అది దేనివల్ల వచ్చిందో నిర్ధారణ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే 60 సంవత్సరాల వయస్సు దాటిన వారు తమకు ఏ వ్యాధి లేకపోయినా, గుండెపోటు లక్షణాలున్న ఛాతీ నొప్పి వచ్చినప్పుడు అశ్రద్ధ చేయకుండా డాక్టర్ ని సంప్రదించాలి.

చికిత్స..

గుండెపోటు తీవ్రతని బట్టి బైపాస్ సర్జరీ లేదా యాంజియోప్లాస్టీ చేస్తారు. ఒకసారి బైపాస్ జరిగిన వారికి మళ్లీ బైపాస్ సర్జరీ చేయడం రోగికి ప్రమాదకరం. దీనికి ప్రత్యామ్నాయమే ఇఇసిపి (ఎన్ హాన్స్ డ్ ఎక్స్ ట్రనల్ క్లైంటర్ పల్షేషన్) శస్త్ర చికిత్స లేకుండా గుండె జబ్బును నయం చేసే ప్రక్రియ ఇది. తద్వారా తీవ్రమైన నొప్పి నుంచి రోగికి విముక్తి కలుగుతుంది. చికిత్సలో భాగంగా రక్తపోటు పట్టీలను పీడన శక్తి ఉపయోగించి (కఫ్) కాళ్ల చుట్టూ కడతారు. గుండె కొట్టుకు చేస్తారు. ఫలితంగా శరీరంలోని రక్తనాళాలన్నింటిలో రక్తసరఫరా అవుతుంది. ముఖ్యంగా గుండెలో. ఇఇపిపి ప్రక్రియలో భాగంగా మూసుకుపోయిన ధమనుల చుట్టున్న చిన్న రక్తనాళాలు (కొలటరల్స్) తెరుచుకుంటాయి. ఇవి రక్త ప్రసరణను పెంచుతాయి. అంతేకాక గుండె కండరాలకి రక్తప్రసరణను సాధారణ స్థితికి తీసుకొస్తాయి. తద్వారా గుండె పనిచేసే సామర్థ్యం పెరిగి గుండె నొప్పి (యంజైనా), ఆయాసం, దడ ఉండవు. అందుకే దీన్ని సహజ బైపాస్ అని అంటారు. ఈ చికిత్స ద్వారా గుండెలో చురుకుగా లేని రక్తనాళాలను కూడా తిరిగి సమర్ధవంతంగా పనిచేయించొచ్చు. సహజంగా కొత్త రక్తనాళాలను ఏర్పరచొచ్చు. దీంతో గుండె కండరాలకు సమద్ధిగా రక్తం అందుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే గుండెకు పూర్తి స్థాయిలో రక్త సరఫరా చేయడం ఈ చికిత్సలో కీలకం. ఈ విధానం వల్ల. ప్రయోజనం ఏమిటంటే గుండె బైపాస్ సర్జరీ లేక స్టెంట్ చేయించుకున్న వ్యక్తుల్లో కొన్నిసార్లు స్టెంట్ లేక బైపాస్ గ్రాఫ్స్ మళ్లీ మూసుకుపోతాయి. దీంతో నొప్పి, ఆయాసం ఎక్కువై గుండె పంపింగ్ తగ్గే అవకాశముంది. అలాంటి వారికి ఇసిపి చికిత్స సమర్ధవంతంగా పని చేస్తుంది. ఈ ప్రక్రియలో శస్త్ర చికిత్సలు ఉండవు. సాధారణంగా 35 సిట్టింగ్ లో చికిత్స మొత్తం పూర్తవుతుంది. రోజుకు గంట చొప్పున వారానికి ఆరు రోజులు చికిత్స చేస్తారు. చికిత్స కోసం ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదు. శరీరం మీద ఎలాంటి కోత, కుట్లు ఉండవు. గంటసేపు చికిత్స పూర్తయ్యాక హాయిగా ఇంటికి వెళ్లొచ్చు.

గుండెపోటుకు గురికాకుండా ఉండాలంటే..

- **రోజూ ఉదయాన్నే ఆరగంట పాటు వాకింగ్ చేయాలి.**
- **తినే సమయంలో అదనంగా ఉప్పు వేసుకునే అలవాటుకు స్వస్తి చెప్పండి. రోజులో ఒకటిన్నర స్పూన్ (2400ఎం.జి) ఉప్పు మాత్రమే తీసుకోవాలి.**
- **రోజూ ఐదు రకాల పండ్లు తినండి.**
- **ఆల్కాహాల్ అధిక మోతాదులో తీసుకోవడం ఏ మాత్రం మంచిది కాదు. దానిని మానేయడమే ఉత్తమం.**
- **గుండె ఆరోగ్యంగా ఉండాలంటే మెట్లు ఎక్కండి. మీరు పైకి ఎక్కితే మీ రక్తపోటు తగ్గుతుంది.**
- **పొగ తాగే అలవాటు ఉంటే ఈరోజే మానేయండి. రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడే అవకాశాలను స్మోకింగ్ మరింత పెంచుతుంది.**
- **కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోండి.**
- **వారానికొక్కసారైనా చేపలు తినాలి. చేపల నుంచి ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికమొత్తంలో లభిస్తాయి. గుండె జబ్బులు, ఆర్థరైటిస్, డిప్రెషన్ క్యాన్సర్ల నుంచి రక్షణ కల్పించడంలో ఇవి కీలక పాత్ర వహిస్తాయి.**
- **లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ షుగర్, బి.పి. పరీక్షలను తరచుగా చెక్ చేయించుకోండి.**
- **బరువును నియంత్రణలో ఉంచుకోండి. ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూసుకోండి.**
- **ఏడాదికోసారి కంప్లీట్ హెల్త్ చెకప్ చేయించుకోవాలి.**
- **డయాబెటిస్ ఉంటే నియంత్రణలో ఉంచుకుని వ్యాయామం చేయడం మరవకండి.**

చిన్నపిల్లలకు ప్రత్యేకం విజయలక్ష్మి ఆసుపత్రి

అందుబాటులో అత్యాధునికి వైద్యసేవలు - డా॥లింగాల మదన్‌మోహన్

డా॥లింగాల మదన్‌మోహన్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

చిన్న పిల్లల వైద్య చికిత్సల నిమిత్తం ధర్మవరం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో 'విజయలక్ష్మి చిన్నపిల్లల ఆసుపత్రి'ని అందు బాటులో తెచ్చారు. డాక్టర్ లింగాల మదన్‌మోహన్ ఆధ్వర్యంలో అన్ని వసతులతో దీనిని ఏర్పాటు చేశారు. పిల్లల వైద్య చికిత్సల నిమిత్తం బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై లాంటి నగరాలకు వెళ్లే అవసరం లేకుండా ధర్మవరం పట్టణంలోనే వైద్య చికిత్సలు అందించేలా దీనిని నెలకొల్పారు. డాక్టర్స్ డే సందర్భంగా చిన్న పిల్లల జబ్బులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ లింగాల మదన్ మోహన్ ప్రజాశక్తికి పలు విషయాలను వెల్లడిం చారు. సాధారణంగా పిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నందున ఎక్కువగా జబ్బుపడే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో జబ్బు తొలి దశలోనే గుర్తించి దానికి తగిన చికిత్సలు అందిస్తే ఆ వ్యాధి నయం అవుతుందన్నారు. ముఖ్యంగా పురిటి పిల్లలకు ప్రాణాంతక వ్యాధిగా పసికీర్లు ఉంటాయన్నారు. పసికీర్లపై ఎలాంటి అశ్రద్ధ చేయరాదన్నారు. పసికీర్లకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశంతో ధర్మవరం పట్టణంలో సయ్యద్ ప్లాజాలో విజయలక్ష్మి చిన్నపిల్లల ఆసుపత్రిని అత్యాధునిక సౌకర్యాలతో నెలకొల్పామన్నారు. చికిత్సల నిమిత్తం హైదరాబాద్, బెంగుళూరు లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా ధర్మవరం పట్టణంలోనే అత్యాధునిక చికిత్సలను అందిస్తున్నట్లు చెప్పారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఫీజులను తీసుకుని చికిత్సలు చేస్తున్నామన్నారు. నెలల నిండకనే పుట్టిన పిల్లలకు పూర్తి స్థాయి ఆరోగ్యాన్ని అందించేలా ఆసుపత్రిలో వసతులు ఉన్నాయన్నారు. 24 గంటలూ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. తమ తండ్రి విశ్రాంత తహశీల్దార్ లింగల వెంకటేశులు స్ఫూర్తితో ఆసుపత్రిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ సొంత ప్రాంత ప్రజలకు తమ వంతు సేవ చేయాలన్న ఉద్దేశంతో ధర్మవరంలో ఆసుపత్రిని నెలకొల్పామన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

Fariah Maternity & Child Care

R.P.G.T. Road, Hindupur.
Email : dr.vkaftab@gmail.coim

కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు,
గర్భసంచి ఆపరేషన్లు,
పిల్లలు కాకుండా ఆపరేషన్లు,
సంతానసాఫల్య చికిత్సతో పాటు
చిన్న పిల్లలకు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో
కూడిన వైద్యసేవలు అందించబడును.



Dr. Aftab
M.B.B.S., M.D.,
(Paediatrics) Nals
New Born & Child Specialist

Dr. B.Sharmila Begum
M.B.B.S., D.G.O.
Obstetrician & Gynaecologist

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

PRASANTHI MULTI SPECIALITY HOSPITALS

Behind Hond Show Room, Hindupuram-515201, Anantapur Dist (A.P.)
24 Hours Emergency Services, Ph: 08556-223230.

మా ప్రత్యేకతలు: ల్యాప్రోస్కోపిక్ మరియు ఎండోస్కోపి చేయబడును, **గ్యాస్ట్రో ఎంటరాలజీ:** గ్యాస్ట్రబుల్, తేపులు, వాంతులు, కడుపులో గడ్డలు, కడుపునొప్పి, ప్రేగు, లివర్, ఆల్కహాల్, ఫాంక్రియాజ్ సంబంధితత వ్యాధులు, మలబద్ధకము, విరేచనాలు.

జనరల్ సర్జరీ: జ్వరము, థైరాయిడ్, రొమ్ముగడ్డలు, డయాబెటిక్ ఫట్ (ఫూట్), అల్సర్, హెర్నియా, హైడ్రోసిల్, ఫిజర్స్, ఫిస్టులా, మొలలు వారికోస్ వేన్స్ సున్తీ ఆపరేషన్, కాలిన గాయాలు, కేన్సర్‌గడ్డలు మరియు అన్నిరకాల గడ్డలకు చికిత్స చేయబడును. గాయాలకు కుట్లు లేకుండా గమ్ముద్వారా అతికించడం.

ల్యాప్రోస్కోపిక్ ద్వారా: (కుట్లు పడకుండా) డయాగ్నస్టిక్ ల్యాప్రోస్కోపిక్, అపెండిక్టమి, కొలెక్టమీ, (24 గంటల ఆపరేషన్, పిత్తాశయంలోరాళ్లు తీయడం, ఫ్యామిలీ ప్లానింగ్) హెర్నియా, హిస్టరెక్టమీ మొదలగు శస్త్రచికిత్స సేవలు లభించును. సాధారణ కాన్పులు సిజేరియన్, హిస్టరెక్టమీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ప్రేగులో గర్భం నిలవడం ఆపరేషను, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, ఓవరియాన్, పెయిన్‌లెస్ లేబర్.

Dr. M.Chandana Deepthi
M.B.B.S., DGO, DNB
SVMC (Tirupathi)
Ex. Resident (Baptist-Bangalore)

Dr.Sowdin Reddy
M.B.B.S., M.S., Surgeon
Surgical Gastro (Fellowship)
SVIMS, Tirupathi.

డాక్టర్ డే శుభాకాంక్షలతో...

విజయలక్ష్మి చిన్నపిల్లల హాస్పిటల్

డోర్ నెం.16-176-, దుర్గమ్మగుడి వెనుక, (Old ING Vysya Bank) 1వ ఫ్లోర్,
సయ్యద్ ప్లాజా, ధర్మవరం-515671, అనంతపురం.

మా ప్రత్యేకతలు:
- ల్యాబ్, X-Ray & Pharmacy సౌకర్యం. అత్యాధునికమైన NICU
- కృత్రిమ శ్వాస యంత్ర సదుపాయం (వెంటిలేటర్ HFNC/Surfactant/ABG/ సెంట్రల్ ఆక్సిజన్).
- నెలలు నిండకుండా పుట్టిన శిశువుకు ప్రత్యేక చికిత్స.
- పురిటి పిల్లలలో వచ్చే ప్రాణాంతక పసిరికలకు రక్త మార్పిడి చికిత్స.
- PICU మరియు చిన్నపిల్లల అత్యవసర వైద్య సేవలు.
- అన్నిరకాల టీకాలు, అన్ని రోజులు ఇవ్వబడును (Vaccination & Well Baby Clinic)
- సామాన్యునికి అందుబాటులో అత్యాధునిక వైద్యము.

హైదరాబాద్ మరియు బెంగుళూరు లాంటి ఇతర దూర ప్రాంతాలకు వెళ్ళే అవసరం లేకుండా ఇప్పుడు ధర్మవరం పట్టణంలో మొట్టమొదటిసారిగా పురిటి పిల్లల ICU స్పెషలిస్ట్ అందుబాటులో ఉన్నారు.

సామాన్యునికి అందుబాటులో అత్యాధునిక వైద్యము.

అత్యవసర కేసులు చూడబడును.

సంప్రదించండి:సెల్: 9440157483

డా॥ యల్.మదన్‌మోహన్
M.B.B.S., DNB (Paediatrics)
Fellowship in NEONATOLOGY
Ex. Registrar MALATHI MANIPAL,
COLUMBIA ASIA HOSPITAL, BANGALORE.

SAI KRISHNA NURSING HOME

Near RTC Bus Stand, GUNTAKAL-515801. Ph: 08552-222203, 08552-222020, Cell: 7997744558

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ప్రతి శనివారం సెలవు

డా॥జి.ఎన్.వెంకటేష్,
M.B.B.S, DGO, DNB,(G.S) Delhi

డా॥పి.హిమబిందు, M.B.B.S
డిడిపి డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు
గుంతకల్లు

మీరు కొన్న మందులు
సరియైన గడువు తేదీని చూడుకొని వాడవలెను.

NEW SRI BALAJI MEDICAL STORES
Near RTC Bus Stand Guntakal-515 801, Cell:9392322088

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

BALAJI MULTI SPECIALITY HOSPITAL

R.P.G.T. Road, HINDUPUR, Sri Satya Sai District

Facilities Available
* Paediatric Intensive Care Unit
* Neonatal Intensive Care Unit - Level III
* Mechanical Ventilators
* Servo Controlled Radiant Warmers
* Pulse Oxymeters
* Phototherapy Units
* Multimonitors
* Nebulisation
* Vaccination and Well Baby Clinic
* Parent Educaiton

1.గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు అత్యవసర వైద్య సేవలు అందించబడును. 2.గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ వైద్య సౌకర్యం బుతుస్రవ సమస్యలకు వైద్యము. 3.సంతానము లేని దంపతులకు కౌన్సిలింగ్ మరియు వైద్యము వీర్యకణాల లోపానికి ఐయుఐ ద్వారా గర్భాధారణ స్కానింగ్ ద్వారా స్త్రీ సంబంధిత వ్యాధులకు ఖచ్చితమైన నిర్ధారణ. 3.స్త్రీ సంబంధిత క్యాన్సర్లు ప్రాథమిక దశలో గుర్తించి గర్భసంచిలో గడ్డలకు, ఇన్‌ఫెక్షన్లకు ఆధునికమైన హిస్టరోస్కోపి ఆపరేషన్ ద్వారా చికిత్స అందించబడను.

Dr. G.Naga Sindhu
MBBS, DNB (OBG), MRCOG)
Ex.Resident RDT Hospital, Bathalapalli
Obestericiän & Gynaecologist

Dr. V.Yogananda Reddy
MBBS, D.A., D.N.B.,
Ex.Resident, Yashoda Hospital
Hyderabad
Anaesthesia & Critical

Dr.Prem Kumar. B
MBBS, DCH

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

OM IMAGING & DIAGNOSTICS

R.P.G.T. Road, HINDUPUR, Sri satya sai District



Facilities Available
* Advanced 1.5 Tesla MRI Scanner
* 32 Slice CT Scanner
* 2DI 3D Ultrasound with Doppler
* Health Check Packages
* Laboratory Investigations
* USG guided Procedures
* USg guided Procedures
* State of the art equipment
* Quality Reports
* Afforable care
* 24X7 Services

Dr. Karthik
MBBS, MDRD

డాక్టర్స్ డే శుభాకంక్షలు

ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ కోరికలను, సంతోషాలను పణంగా పెట్టి డాక్టరు కావడమే ధ్యేయంగా పెట్టుకొని చదివి డాక్టర్ వృత్తి పూల బాట కాదని తెలుసుకొని,విమర్శలను ఎదుర్కొంటు అనునిత్యం రోగి సేవలో ఉండే వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలతో....



Dr.PANEM NAZIER
MD(DVL),DCH
CIVIL SURGEON
SUPERINDENT Govt Hospital
చర్మ వ్యాధుల నిపుణులు

Dr.M.PADMALATHA
M.S.(G.S) DGO
CIVIL SURGEON SPECIALIST

Dr.M.NAGA PRASAD
MBBS, MS GENERAL SURGERY

Dr.E.VENKATESWARLU
MBBS, DCH

Dr.NIVEDITHA MEENUGA
MS, ENT
CAS SPECIALIST

Dr.VIVEK KULLAYAPPA
DENTEL ASSISTANT SURGEON

Dr.SAKE KIRAN
CIVIL ASSISTANT SURGEON
GENERAL

Dr.KONAKONDLA SUREKHA
CIVIL ASSISTANT SURGEON
GENERAL

Dr.R.VAISHNAVI
CIVIL ASSISTANT SURGEON
MD PATHOLOGY

Dr.R.S.BALAJI
CIVIL ASSISTANT SURGEON

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

నిత్యం ఆరోగ్య పరిరక్షణ తో ఎంతో మంది రోగుల ఆరోగ్యాలను కాపాడుతూ తమ విలువైన వైద్యం అందిస్తున్న డాక్టర్ మిత్రులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

మీ శ్రేయోభిలాషి
కనేకల్

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

శ్రీ వేద హాస్పిటల్

60 Feet Road, old Sai Krishna Hospital, Guntakal-515801.

డా॥ జయవర్ధన్‌రెడ్డి, M.D. GM.,
F(Diab.) షుగర్ వ్యాధి నిపుణులు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

ఆపద సమయంలో మేము ఉన్నాము....రోగుల ప్రాణాలే తమ లక్ష్యం అంటు...రోగుల ప్రాణాలను కాపాడుతున్న వైద్యులకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వైద్య సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

డా॥ రోహిల్ కుమార్
మెడికల్ సూపరింటెండెంట్ జిల్లా ఆసుపత్రి, హిందూపురం
శ్రీ సత్య సాయి జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో......

శ్రేయ డయాగ్నస్టిక్స్

7-7-80, ఆర్.టి.సి. బస్టాండ్ రోడ్, హిందూపురం.
సెల్:- 9440243269, ఫోన్: 08556-222555

జి.వి.అనిల్‌కుమార్
హిందూపురం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

SREENIVASA NURSING HOME

శ్రీనివాస చెవి, ముక్కు, గొంతు మరియు అలర్జీ క్లినిక్
ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన, బజాజ్ షోరూం రోడ్డు, ఆర్‌పిజిటి కాలనీ, హిందూపురం - 515 201

మా ప్రత్యేకతలు: చెవి, ముక్కు, గొంతు, ఎండోస్కోపీ, ఎండోస్కోపిక్ సైనస్ సర్జరి, చెవి మైక్రో సర్జరి, అలర్జీ చికిత్స.

డా॥ జి.వి. భాస్కర్‌రెడ్డి, M.S., ENT చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్, గవర్నమెంట్ హాస్పిటల్ హిందూపురం, ఫోన్: 08558-225011, 226011, సెల్: 9849084504.

శ్రీనివాస నర్సింగ్ హోం

సంతాన సాఫల్య కేంద్రము
ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన, బజాజ్ షోరూం రోడ్డు, ఆర్‌పిజిటి కాలనీ, హిందూపురం - 515 201

మా ప్రత్యేకతలు: గర్భిణీ స్త్రీ పరీక్షలు, స్కానింగ్, సురక్షితమైన కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, సంతానము లేమికి చికిత్స

డా॥ పి.అరుణకుమారి, M.B.B.S., DGO స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు ఫోన్: 08558-225011.

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

Dr.SALMA BHANU BAMS

గుడుమల క్లినిక్

Rajiv Gandhi University of Health & Sciences
Bangalore Karnataka,
Madakasira Main Road, Opposite Canara Bank Parigi

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఒక మహత్కార్యంగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు "డాక్టర్స్ డే శుభాకాంక్షలు"

మీ
శ్రేయోభిలాషి
గుంతకల్లు

సన్ చిన్న పిల్లల హాస్పిటల్
SUN CHILDREN'S HOSPITAL

గురునాథ్ థియేటర్ వెనుక, రిలయన్స్ పెట్రోల్ బంక్ రోడ్, లక్ష్మివిలాస్ హోటల్ ఎదురుగా
హిందూపురము, సెల్: 9701624365

Ex. రెసిడెంట్ లేపాక్షి హాస్పిటల్ హైదరాబాద్

Dr. Naresh Samanthula
Consultant pediatrician and neonatologist

డాక్టర్స్ డే శుభాకాంక్షలు.......

ప్రణయ్ చిన్న పిల్లల ఆసుపత్రి

పురిటి పిల్లల మరియు చిన్న పిల్లల ఎమర్జెన్సీ కేర్ సెంటర్
చిన్న పిల్లల అలర్జీ, ఆస్తమా సెంటర్

డా॥బి. వెంకటరమణ
ఎం.బి.బి.ఎస్., డిసిహెచ్
చిన్నపిల్లల వైద్య నిపుణులు,
ప్రణయ్ చిన్నపిల్లల ఆసుపత్రి హిందూపురం

డా॥బి.శ్రీకాంతి
ఎం.బి.బి.ఎస్., డిసిహెచ్
సివిల్ అసిస్టెంట్ సర్జన్
ప్రభుత్వాసుపత్రి హిందూపురం

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

శ్రీ శ్రీనివాస సర్జికల్ ఆసుపత్రి

FULL HD LAPROSCOPIC EQUIPPED HOSPITAL

మా ఆసుపత్రి నందు అందించు వైద్య సేవలు:

డా॥ చంద్రకిరణ్‌రెడ్డి
M.B.B.S., M.S.,FMAS (LAP)
జనరల్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్
మాజీ సీనియర్ కన్సల్టెంట్
ఆర్.డి.టి. హాస్పిటల్
బత్తలపల్లి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

జతిన్ క్లినిక్

శ్రీనివాస టాకీస్ ప్రక్కన, ఆర్.పి.జి.టి. రోడ్డు హిందూపురం.

మా ప్రత్యేకతలు: హైబిపి, షుగర్, విషజ్వరాలు, ఊపిరితిత్తులు, గుండె జబ్బులు, థైరాయిడ్, ఫిట్స్, పాముకాటు, పాయిజన్ కేసులకు ప్రత్యేక చికిత్స కలదు.

డా॥ ఎం.వెంకటరమణ నాయక్
ఎంబిబిఎస్, ఎండి, జనరల్ ఫిజీషియన్
హిందూపురం. ఫోన్: 08556-223309
సెల్: 7396274705

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

Sri Venkateswara Clinic

K.L. Road, Hindupuram

డాక్టర్ నీరజ
ఎంబిబిఎస్, డిజిఓ,
స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు
సివిల్ అసిస్టెంట్ సర్జన్
జిల్లా ప్రభుత్వాసుపత్రి, హిందూపురం

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

శ్రీ జ్ఞానేశ్వర స్కిన్ క్లినిక్

డా॥ కె.కాశీ విశ్వనాథ్, MBBS, MD (DVL)
చర్మవ్యాధి నిపుణులు

శ్రీ రంగనాథ మందిరం ప్రక్కన, పాత నవతా ట్రాన్స్‌పోర్ట్ ఎదురుగా, ఎం.ఎఫ్. రోడ్, హిందూపురం, ఫోన్:08856-229966, సెల్:9440304747.

మా ప్రత్యేకతలు: 1.అన్ని రకముల చర్మవ్యాధులకు చికిత్స 2.ఎలక్ట్రోకాటరి, రేడియోకాటరి 3.కెమికల్ పీలింగ్ 4. PRP (Platelet Rich Plasma) ద్వారా రాలే వెంట్రుకలకు చికిత్స 5. Subcision &Iontophoresis అధిక చెమటలకు (చేతులు/పాదాలు) చికిత్స 7.Patch testing స్కిన్ అలర్జీలకు 8.సోరియాసిస్ మరియు బొల్లికి ప్రత్యేక చికిత్స

శ్రీ హనుమాన్ నరసింహా మెడికల్ & జనరల్ స్టోర్స్

హ్యాపీ ప్రైన్ చిన్న పిల్లల ఆసుపత్రి

వాసవి ధర్మశాల రోడ్డు, హిందూపురం
పురిటి పిల్లల మరియు చిన్న పిల్లల ఎమర్జెన్సీ కేర్ సెంటర్
చిన్న పిల్లల అలర్జీ, ఆస్తమా సెంటర్

అనారోగ్యాలను లెక్కచేయక ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తున్న డాక్టర్ మిత్రులకు 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలతో...

డా॥ సుప్రవీణ్ మాకం
ఎం.బి.బి.ఎస్, డి.సి.హెచ్.
చిన్నపిల్లల, మరియు పురిటి పిల్లల వైద్యనిపుణులు

డా॥హరీష్‌రెడ్డి
ఎం.బి.బి.ఎస్.,డి.ఎన్.బి., పీడియాట్రిక్స్
చిన్నపిల్లల, మరియు పురిటి పిల్లల వైద్యనిపుణులు

మా వద్ద అత్యాధునిక స్కానింగ్ సౌకర్యాలు

డాక్టర్ నంది శేఖర్
రేడియాలజిస్ట్, ఎండి
గురు స్కానింగ్ సెంటర్.

గురు స్కానింగ్ సెంటర్

డోర్.నెం.26-4-851, ఆర్పీజీటీ రోడ్డు, శ్రీనివాస టాకీస్ దగ్గర, హిందూపురం.
ఫోన్ - 9052252054

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

విజయ హాస్పిటల్

(ప్రణవి హార్ట్ కేర్ సెంటర్)

మా ప్రత్యేకతలు:
గుండె జబ్బులు, బి.పి., షుగర్, కొలెస్ట్రాల్, స్థూలకాయం, జ్వరం, థైరాయిడ్, ఆస్తమా, జాండీస్, ఫిట్స్, పక్షవాతం తదితర అన్నిరకముల జబ్బులకు చికిత్స అందించబడును.

డా॥ నరేంద్రకుమార్ జక్కా
M.B.B.S., (OSM) MRCP (U.K.)
జనరల్ ఫిజీషియన్ & కార్డియాలజిస్ట్

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

జనని హాస్పిటల్

రాధిక థియేటర్ ప్రక్కన, బైపాస్ రోడ్డు, కదిరి, ఫోన్: 08494-224666.

మా హాస్పిటల్ నందు అందించు వైద్య సేవలు:

డా॥ రాఘవేంద్ర
M.D.S.,
విజయ డెంటల్ కేర్
మెయిన్‌రోడ్డు, కదిరి.

డా॥ ఎం.నిశ్చల
MBBS, DNB, (OBG & GYN)
స్త్రీల వైద్య నిపుణులు

డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

కె.ఆర్.హాస్పిటల్

ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తమ కోరికలను, సంతోషాలను పణంగా పెట్టి డాక్టరు కావడమే ధ్యేయంగా పెట్టుకొని చదివి డాక్టర్ వృత్తి పూల బాట కాదని తెలుసుకొని, విమర్శలను ఎదుర్కొంటు అనునిత్యం రోగి సేవలో ఉండే నా తోటి వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు....

డా॥కె.ఆర్.సతీష్ M.B.B.S.,D.C.H.,C.P.S.,(Mumbai)
చిన్న పిల్లల వైద్య నిపుణులు, మడకశిర

బాలాజి కంటి ఆసుపత్రి

(సూపర్ స్పెషాలిటీ మైక్రోసర్జరీ & ఫాకో సెంటర్)
డోర్ నెం. 18/1009/బి, కొత్త బస్టాండ్ వెనుక, సాయికృష్ణ ఆసుపత్రి ప్రక్కన, గుంతకల్లు - 515 801, ఫోన్: 08552-223689

మా హాస్పిటల్ నందు లభించు వైద్య చికిత్సలు

- కంప్యూటర్‌లతో కంటి పరీక్ష
- మడం పెట్టగల లెన్స్‌తో అత్యాధునికమైన కుట్టులేని లేజర్ ఫాకో ఆపరేషన్
- 5 ఫైవ్ స్లిట్ ల్యాంప్‌తో డిజిటల్ కంప్యూటర్ ఇమేజింగ్ సిస్టం.
- గ్లకోమా (నీటి శుక్లం) పరీక్ష మరియు చికిత్స
- కంటాక్ట్ లెన్స్ క్లినిక్
- లామినార్ ఆపరేషన్ థియేటర్
- ఫండస్ కెమెరా
- యాగ్ లేజర్
- లిక్స్

డా॥ కె.వి.వి. సాయిప్రసాద్
M.B.B.S, D.O. F.A.G.E.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

శ్రీ బాలాజి క్లినిక్

గోరంట్ల మెయిన్ రోడ్, సాయిబాబా స్వాగత ఆర్చ్ దగ్గర విద్యుత్ కార్యాలయం ప్రక్కన, పెడపల్లి గ్రామం, పుట్టపర్తి మం॥, శ్రీ సత్యసాయి జిల్లా. ఆం.ప్ర-515231.
ఫోన్:08555-293955, సెల్:9182753886.

అనారోగ్యాలను లెక్కచేయక ఆత్మవిశ్వాసమే ఆయుధంగా ప్రజలందరికి ఆరోగ్యాన్ని అందించే మహానుభావులయిన డాక్టర్లకు అందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...

డా॥ మురళీకృష్ణ నాయక్ M.B.B.S
జనరల్ వ్యాధి నిపుణులు

BALAJI NURSING HOME
the Children's Hospital
Bangalore Road, Hindupur

FACILITIES AVAILABLE:

- Nicu
- Phototherapy
- Vaccination
- Nebulization
- Developmental Counselling
- Emergency Paedisirics & Neonates Services
- Brest Feeding Counselling
- Deliveries
- Family Planning
- Intertility Care
- Postmenopausal Counselling

Dr.B.V. PRASAD
M.B.B.S., M.D., DCH
Children's Specialist

Dr.Smt SREEVANI
M.B.B.S., FAGE
Observation & Gynaecologist